వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం17, అక్టోబర్, 2022 16 పేజీలు

## రాష్ట్రంలో మూడు డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లు ప్రారంభం



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ: బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో జ్యోతిప్రజ్వలన చేసి డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బ్యాంక్ అధికారులు

16లో..

## మిల్లర్ల బియ్యం దందా



- రూట్ మార్చిన రేషన్ బియ్యం మాఫియా...
- ఏజెంట్ల ద్వారా జోరుగా సాగుతున్న వ్యాపారం
- రేషన్ బియ్యంను పాలిష్ చేస్తున్న వ్యాపారులు..?
- పట్టుబడుతున్నా లెక్క చేయని వ్యాపారులు
- సీఎంఆర్ మిల్లులో టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన పిడిఎస్ బియ్యం..

భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని సీఎంఆర్(కస్టమైజ్డ్ మిల్లింగ్ రైస్) మిల్లర్లు పిడిఎస్ దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారు. సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు అంటే మిల్లర్లకు భయమే లేకుండా పోయింది. అక్రమ దందాకు మిల్లర్లు తెరలేపడంతో బియ్యం వ్యాపారులకు వరంగా మారింది. ట్రాన్స్‌పోర్ట్ భారం తగ్గి రాత్రికి రాత్రే టన్నుల కొద్ది పిడిఎస్ బియ్యాన్ని మిల్లర్లకు చేరుస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. సివిల్ సప్లయ్, పోలీసులను మేనేజ్ చేయడం వ్యాపారులకు వెన్నతో పెట్టిన విద్య కావడంతో ఎన్నిసార్లు పట్టుబడినా వ్యాపారం మాత్రం ఆగడం లేదు.

రేగొండ, ప్రభాతవార్త జయశంకర్

2 లో..

## ఆర్టీవో కార్యాలయంపై ఇంటలిజెన్స్ ఆరా




### ఇక్కడిది మామూలే

ఆర్టీవో కార్యాలయంలో బహిరంగ వసూళ్ళు



- పైసలు ముడితేనే పనులు ముందుకు
- ప్రైవేటు వ్యక్తులు... సిబ్బందితో వసూళ్ళు చేస్తున్న ఉన్నతాధికారులు
- డీటీసీ కార్యాలయమే అడ్డా
- కంచె చేను మేస్తున్న వైనం

2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్

గత కొన్ని రోజులుగా ఆర్టీవో కార్యాలయంపై వార్త దిన పత్రికలో వస్తున్న కథనాలకు స్పందించిన ఇంటలిజెన్స్, ఎస్‌బీ అధికారులు ఆదివారం ఆరా తీశారు. అక్రమాలకు అడ్డాగా మారిన వరంగల్ రవాణా శాఖ కార్యాలయంపై ప్రజల నుండి ఎన్నో ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వారు విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది.

## గ్రూప్-1 పరీక్షలకు 82శాతం హాజరు





16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గ్రూప్-1 పరీక్షలకు జిల్లాలో 3410మందికి గాను 2810మంది హాజరు కాగా 82శాతంగా నమోదైనట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఆదివారం జిల్లాలోని 14కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో జిల్లా కేంద్రంలో ఉన్న పరీక్షా కేంద్రాలు కొన్నింటిని కలెక్టర్ అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్‌తో కలిసి పర్యవేక్షిస్తూ నిర్వహణ తీరును అభ్యర్థులకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.

## అటకెక్కిన దళిత బంధు

- ఎంపికపై వీడని సందిగ్ధత
- అర్హులైన వారికి దళితబంధు అందేనా..?

2 లో..

శాయంపేట, అక్టోబరు 16, ప్రభాతవార్త: మండలంలో ఉన్న దళితులకు మొదటి విడత నిరాశే ఎదురైనా రెండోవిడత నైనా తమకు దళితబంధు వస్తుందని చాలామంది అర్హత యువత ఎంపికపై వెయ్యికళ్లతో ఎదురు చూస్తున్నారు. టీఆర్‌ఎస్‌పార్టీలో పనిచేసే వారికి ఖచ్చితంగా ఇస్తామని, అన్ని గ్రామాల్లో అర్హులు పదుల సంఖ్యలో పైరవీలు చేసుకుంటు ఎవరికివారు తమ అంచనాలు వేస్తున్నారు.



# మిల్లర్ల బియ్యం దందా..

(మొదటి పేజీ తరువాయి..)

### మిల్లర్ల మాయజాలం..

సీఎంఆర్ మిల్లర్లు సివిల్ సప్లయ్ బియ్యాన్ని ఇవ్వడంలో మాయజాలం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రేగొండం మండల పరిధిలోని నిజాంపల్లిలోని కేశవసాయి రైస్ మిల్లు, మండలకేంద్రంలోని శ్రీ శ్రీనివాస రైస్ మిల్లు, రంగయ్యపల్లిలోని మారుతి రైస్ మిల్లు, రాయపల్లిలోని అన్నపూర్ణ రైస్ మిల్లులు సిఎంఆర్ మిల్లులుగా కొనసాగుతున్నాయి. అయితే ప్రభుత్వ రంగ సంస్థల నుంచి కొన్న ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న మిల్లర్లు క్వింటా వడ్లకు 65నఇలోల బియ్యాన్ని సివిల్ సప్లయ్‌కు అందజేయాల్సి ఉంటుంది. అయితే మిల్లర్ల వద్ద ధాన్యం నిల్వ చేసేందుకు సరైన వసతులను చూడకుండానే మిల్లర్లకు అనుమతులు ఇస్తుండడంతో భారీ వర్షాలకు వడ్లు తడిసి మిల్లర్లకు టన్నుల్లో తరుగువస్తుంది.

### మిల్లర్ల అడ్డదారి..

మిల్లర్లు తరుగు నష్టాన్ని అధిగమించేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని పలువురు బాహాటంగానే పేర్కొంటున్నారు. మిల్లర్లు తమ వద్ద ఉన్న స్టాక్ లెక్కలను చెప్పేందుకు తడబడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలకేంద్రానికి కూతవేటు దూరంలోని తాటివనంలోని సిఎంఆర్ మిల్లర్‌కు 2టన్నుల తరుగు నష్టం వచ్చినట్లుగా నిర్వాహకులు తెలుపుతున్నారు. అయితే లక్షలు వెచ్చించి వ్యాపారం చేస్తున్నా మిల్లు నిర్వాహకులు లాభాల బాట తొక్కేందుకు అడ్డదారులు నిర్మించుకొని తిరుగులేని దందా సాగిస్తున్నారు. రాత్రికి రాత్రి ఏజెంట్ల ద్వారా పిడిఎస్ బియ్యం దిగుమతి చేసుకుని తాము సేకరించి ధాన్యం చేసిన మిల్లింగ్‌లో కలుపుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కనిపర్తి దారిలో ఉన్న మిల్లులో సైతం దసరా పండగకు ముందు బియ్యం దిగుమతి కాగా సివిల్ సప్లయ్ ఆఫీసర్లు దాడులు చేసినట్లుగా గ్రామస్థులు పేర్కొంటున్నారు. మండలంలో రాటు తేలని బియ్యం వ్యాపారులు బియ్యం దిగుమతి చేస్తూ, తమ దందాను సాగిస్తున్నట్లుగా తెలుస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు హన్మకొండ జిల్లాకు సరిహద్దుగా ఉన్న నిజాంపల్లిలో కేశవ మిల్లింగ్‌లో దందా జోరుగా ఆసగుతోందని చుట్ట పక్కల గ్రామస్థులు పేర్కొంటున్నారు. శాయంపేట మండల పరిధిలోని డీలర్లు లబ్దిదారుల నుంచి బియ్యాన్ని సేకరించి మిల్లులో డంపు చేస్తూ వ్యాపారులు సోమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో పలుమార్లు పట్టుబడిన మిల్లర్, వ్యాపారుల తీరులో ఎలాంటి మార్పు రాలేదు. రెండు రోజుల క్రితం టాస్క్‌ఫోర్స్ సిఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో రైస్ మిల్లుపై దాడులు చేయగా 40క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుబడ్డాయి. మిల్లు యజమాని బొల్లబోయిన రమేష్‌తో పాటు బియ్యం వ్యాపారి బెల్లం శ్రీధర్‌పై కేసు నమోదు చేసి బియ్యాన్ని సివిల్ సప్లయ్ ఆఫీసర్లకు అప్పగించారు. మిల్లర్లు గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని పిడిఎస్ బియ్యాన్ని ఏజెంట్ల ద్వారా సేకరిస్తున్నారు. ఆర్వాత వాటిని పాలీష్ చేసి సివిల్ సప్లయ్‌కు అప్పగిస్తున్నారు. కొంతమంది నూకలుగా మార్చి లిక్కర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల జిల్లాలో గణపురం వద్ద భారీ స్థాయిలో బియ్యం పట్టుబడటమే ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అక్రమ బియ్యం వ్యాపారం మిల్లర్లకు కాసులు కురిపిస్తోంది. ఏదిఏమైనా జిల్లాలో మిల్లర్లపై ఒక కన్నువేసి అక్రమ దందాను అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆర్టీవో కార్యాలయంపై ఇంటలిజెన్స్ ఆరా

(మొదటి పేజీ తరువాయి..)





కాగా ప్రభుత్వానికి ప్రజల వారధిగా ఉంటూ నియమ నిబంధనలకు లోబడి తమ ఉద్యోగ వృత్తి ధర్మాన్ని నెరవేర్చాల్సిన పలువురు అధికారులు, పోలీసులు దళారుల అవతారం ఎత్తి అక్రమార్జనల దందా కొనసాగిస్తూ నేపథ్యంలో వార్త నిఘా టీమ్‌కు లంచాలు తీసుకుంటూ దొరకడంతో అందుకు సంబందించిన పూర్తి వివరాలను ఇంటలిజెన్స్, ఎస్‌బీ అధికారులు సేకరించారు. ఇప్పటికైనా అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొని అక్రమదందాను అరికట్టాలని వాహనారులు, ప్రజలు, మేధావులు కోరుతున్నారు.




## రాష్ట్రంలో మూడు డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లు ప్రారంభం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో జ్యోతిప్రజ్వలన చేసి డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బ్యాంక్ అధికారులు మేనేజింగ్ డైరెక్టర్ (ఆర్,సి అండ్ ఎస్ఎఆర్‌జి) అశ్విన్‌కుమార్ తివారి, హైదరాబాద్‌సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ అమిత్ జింగ్రాన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగాన్ని వీక్షించారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో అన్ని బ్యాంకుల్లోను డిజిటల్ బ్యాంకింగ్ సేవలను తీసుకవస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. డిజిటల్ బ్యాంకింగ్‌కు చాలా ప్రాధాన్యత సంతరించుకుందని వివరించారు. డిజిటల్ బ్యాంకింగ్ సేవలే కాకుండా విద్యాబోధనకూడా డిజిటల్ రంగంలోకి తీసుకవస్తామన్నారు. ఇండియాలో డిజిటల్ విప్లవం వస్తుందని తెలిపారు. తెలంగాణలో మూడు డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్లను ప్రారంభించామన్నారు. మొదట ఖమ్మం, సిరిసిల్ల, జనగామలో ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో ధనవంతులకే క్రెడిట్ కార్డు




ఉండేదని, ఇప్పుడు పేదలందరు క్రెడిట్‌కార్డు వినియోగించు కుంటున్నారని అన్నారు. రేషన్‌కార్డు మాఫియాను అరికట్టి అర్హులైన నిరుపేదలకు రేషన్‌కార్డులు అందించాలని కోరారు. డూప్లికేట్ ఎల్‌పీజీ అకౌంట్లకు చెక్‌పెట్టేందుకు డిజిటల్ బ్యాంకింగ్ ఎంతో సహకారం అందించిందన్నారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు బ్యాంకుల ద్వారా రూ.300కోట్లను డిజిటల్ పద్దతిలో అందిస్తామని తెలిపారు. రూ.50కోట్ల అకౌంట్లను జనధన్ అకౌంట్ల కింద ఓపెన్ చేశామన్నారు. రాష్ట్రంలో జనధన్ అకౌంట్లు కోటి ఉన్నాయన్నారు. బ్యాంకులు గతంలో ధనికులకు మాత్రమే ఉపయోగపడేవని, ఇప్పుడుపేదలకు ఉపయోగపడుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించిన వారే ఇప్పుడు అభినందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జనగామ టీఆర్‌ఎస్‌పార్టీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, యాదగిరిరెడి జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, ఎస్‌బీఐ బ్యాంక్ చీఫ్‌మేనేజర్ ఇండ్లశిరీష, బ్యాంక్ అధికారులు, బీజేపీ నాయకురాలు రావుపద్మ, పార్టీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అటకెక్కిన దళిత బంధు..

(మొదటి పేజీ తరువాయి..)

అభ్యర్థుల విషయంలో ఎంపిక మండలానికి కొన్ని యూనిట్లు మాత్రమే ఉండడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితబంధు పథకానికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉండేవిధంగా చూడాలని కొందరు దళిత ముఖ్యనాయకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. సరైన ఎంపిక చేసి అర్హులైన పేదలకు మాత్రమే ఇస్తే భాగుంటుందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. మండలంలోని ఈ పరిస్థితి భిన్నంగా ఉంది కాబట్టి లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా ఉంటాయో వేచి చూడాల్సిందే. గతంలోఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా అందాల్సిన రుణాలు కూడా సరైన అర్హులకు అందలేదని, కొందరు రాజకీయ నాయకుల కనుసన్నల్లో ఎంపిక జరుగుతుందని భావిస్తున్నారు. దళితబంధు పథకం కింద కూడా అలాగేఎంపిక జరిగితే సరైన అర్హులకు తీరని అన్యాయం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో దళితుల ఆర్థికపరిస్థితులపై అధ్యయనం చేసి పేదలకు మాత్రమే ఈ పథకం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజాభిప్రాయ సేకరణ అనుగుణంగా మండల ముఖ్యనాయకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. లబ్ధిదారుల ఎంపికపై భిన్న అభిప్రాయాలు ఉండటం వలన మరింత ఆలస్యం అవుతుందని, ఆ పార్టీ నాయకులలో గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో దళితబంధుకోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్న అధికార పార్టీ నాయకులు కార్యకర్తలకే అందితే అర్హులకు చివరకు నిరాశే మిగులుతుంది. ఎన్నికల సమయంలో నైనా ఎంపిక జరిగితే ఆ కొందరికైనా వస్తే బాగుంటుందని ఆశావహులు ఎదురుచూస్తున్నారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్య వ్యవస్థ

**స్తంభాద్రి అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యాన్ని గొంతునులపడం ద్వారా ప్రమా దంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందని బీసీ జేఏసీ చైర్మన్ పాల్వంచ రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బు క్కా సత్యనారాయణ, లక్ష్మినరసమ్మ షష్టిపూర్తి ఆది వారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన రామా రావు మాట్లాడుతూ అధికారపక్షం, ప్రతిపక్ష పార్టీలు కవల పిల్లల్లా కలుసుకోవటం వల్ల ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందన్నారు. ప్రజా స్వామ్యాన్ని గొంతు నులపడంతో పాటు ప్రజాస్వా మ్యాన్ని లూటీ చేసి రా ష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతిపక్ష పార్టీల నేతలు పార్టీలు మార టం, కొందరు అధికార పార్టీకి కోవర్టులతో ప్రజలు సమ స్యలతో సతమతమ వుతున్నారని ఆరోపంచారు. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్‌తో పాటు గా జుల భారతి, గుత్తికొండ సుబ్బారావు, మువ్వా శ్రీని వాసరావు, తిరుమల్, టివి రాజు, మేకల భిక్షమయ్య, రెంటాల చిన్న హుస్సేన్, జయవాసు, బుక్కాలక్ష్మి నారాయణ, లక్ష్మినరసమ్మను ఆశీర్వదించి సన్మానించారు.

## ఏజెన్సీ గ్రామాల అభివృద్దే ధ్యేయం

### ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16ః**

ఏజెన్సీలోని మారుమూల గ్రామాల అభివృద్దే ధ్యేయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 20 కుటుంబాల వారు టీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని ఇప్పటికే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. పల్లెల్లో మౌళిక వసతుల కల్పనకు గ్రామాల సర్వతోము ఖాభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలోని నాగారం గ్రామ పంచాయతీ పరిధిలో గల మూలమలుపు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బసంతనగర్‌కు చెందిన అలీహుస్సేన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. బసంతనగర్ నుంచి అలీ హుస్సేన్ బైక్‌పై కమాన్‌పూర్ వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేయగా, 108 సిబ్బంది కుమార్, హబీబ్‌లు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ అలీ హుస్సేన్‌ను 108లో చికిత్స నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు.

## మునుగోడులో టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం ఆదివారం మునుగోడు నియోజకవర్గం శ్రీధిపల్లి గ్రామంలో చండూర్ మార్కెట్ కమిటి చైర్మన్ గుర్రం వెంకట్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, నగావత్ తిరుపతి నాయక్, ఎరవేని రమేష్, మడిగల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రముఖ వైద్యురాలు డా.ఉషారాణి మృతిచెందడంతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో పాటు తదితర నాయకులు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

ఎఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డాక్టర్ ఉషారాణి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్యగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములకల వినోద సాంబయ్య, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నాడెం నగేష్ తదితరులు ఉన్నారు.

**రేవూరి పరామర్శ....**

డాక్టర్ ఉషారాణి మృతిపట్ల మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. నర్సంపేటలోని డాక్టర్ స్వగృహానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

0601 రైటప్: లభించిన గుర్తు తెలియని శవం

పాఖాల వాగులో గుర్తు తెలియని శవం

నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త

నర్సంపేట ఖానాపురం జాతీయ రహదారి బ్రిడ్జి క్రింద పాఖాల వాగులో గుర్తు తెలియని శవం ఆదివారం ఉదయం లభ్యమైంది. ఆదివారం ఉదయం పూట ప్రయాణికులు వాగులో చూడగా ఓ శవం కనిపించింది. ఇట్టి విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో నర్సంపేట ఎస్ఐ రవీందర్ శవాన్ని వాగులో నుంచి వెలికి తీసి స్థానిక పోస్టుమార్టం మార్చురిలో భద్రపరిచారు.

## ఓదెల మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్జీ ప్రియాంక

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం సుల్తానాబాద్ జడ్జీ ప్రియాంక ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన జడ్జీ ప్రియాంకకు ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది జడ్జీ ప్రియాంకను సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శీలం లక్ష్మణ్, ఆలయ కమిటి డైరెక్టర్ మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, రత్నాకర్, అర్చకులు భవాని, పోలీస్ సిబ్బంది రాజేందర్, రాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మర్మత్తు పనులు త్వరగా పూర్తిచేయాలి

### జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి - ప్రభాతవార్త :



ఎల్లాపూర్ నుండి ల్యాగలమర్రికి వెళ్లె దారి గత రెండు నెలల క్రితం వర్షాల కారణాంగా గండి పడి రోడ్డు తెగిపోయిన ఇప్పటికి మర్మత్తుల పనులు ప్రారంభించలేదని జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ ఆరోపించారు. ఆదివారం స్థానిక నాయకులతో కలిసి రోడ్డుపై పడ్డ గండిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవటం లేదన్నారు. తెగిపోయిన గండిని పది రోజులలు పూడ్చి వెంటనే మర్మత్తులు పూర్తి చేయాలని లేనిచో మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రైతుల పక్షాన నిరసనలు, ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, నాయకులు ఆకుల విష్ణు, రాకేష్ యాదవ్, రంగు మహేంధర్, రాజశేఖర్, నందిరెడ్డి, భీమయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ సిలిండర్ పేలి మహిళకు గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ప్రమాదవశాత్తూ సిలీండర్ పేలి ఎన్నం సత్తవ్వ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. సత్తవ్వ ఇంట్లో వంట చేస్తుండగా సిలీండర్ గ్యాస్ లీకేజీ కావడంతో మంటలు చెలరేగడంతో గాయాలపాలైంది. ఇది గమనించిన చుట్టుపక్కల వారు సత్తవ్వను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## నేరాలు-దారుణాలు



## 20లీటర్ల గుడుంబా పట్టివేత కేసు నమోదు

చిట్యాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న 20లీటర్ల గుడుంబాను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు. భూపాలపల్లి మండలం పెద్దకుంటపల్లి గ్రామానికి చెందిన అజ్మీర సాంభయ్య నిషేధిత గుడుంబాను అక్రమంగా తరలిస్తుండగా జడల్‌పేట గ్రామశివారు వద్ద పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో ఆదివారం పేకాట స్థావరాలపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ వాసుదేవరావు ఆదేశాల మేరకు కొంపల్లి గ్రామంలో కొంత మంది పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని అప్రమత్తం చేయగా దాడులు నిర్వహించారు. సీఐ వాసుదేవరావు ఆద్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందం గ్రామంలో దాడులు నిర్వహించి రూ. 15040 నగదు, 13 సెల్‌ఫోన్స్, ఏడు మోటార్ వాహనాలతో పాటు 14 మందిని అరెస్ట్ చేశారు.

## గీతా కార్మికుడికి గాయాలు

మరిపెడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారి పడి గీతకారి ్మకుడికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో ఆదివారం జరిగింది. వివరాలిలా ఉనా ్నయి. గ్రామానికి చెందిన గీతకార్మికుడు చిత్తలూరి సీతారాములు ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం కూడా కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కాడు. కల్లు గీసి దిగుతున్న సమయంలో జారి పడడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తోటి గీతకార్మికులు సీతారాములును చికిత్సకై మహబూబాబాద్ ఆసుప త్రికి తరలించారు. గాయపడిన గీతకారి ్మకుడిని గీత సహకార సంఘం ద్వారా ఆదుకోవాలని కోరారు.

## ఇంటికి చేరుకున్న వ్యక్తి

చెన్నారావుపేట, అక్టోబ్ర, ప్రభాతవార్త

అర్ధరాత్రి అపహరణకు గురైన ఓ వ్యక్తి ఎట్టకేలకు ఇంటికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు ఊపిరి పీల్చుకున్న సంఘటన మండలంలోని బోజెర్వు గ్రామంలో ఆదివారం నెలకొంది. ఇందుకు సంబందించిన వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఇట్టబోయిన నాగరాజు అనే వ్యక్తిని శుక్రవారం అర్ధరాత్రి కిడ్నాప్‌కు గురైన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. గతంలో నాగరాజు మొబైల్ ఫోన్ పోవడంతో అట్టి ఫోన్ ఖమ్మం జిల్లా ఇల్లాందు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తికి దొరికిందన్నారు. ఆ వ్యక్తి సిమ్ కార్డును ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగించాడన్నారు. దీనిపై ఆరా తీయగా నాగరాజు వివరాలు రావడంతో టాస్క్‌ఫోర్టు పోలీసులు నేరుగా గ్రామానికి చేరుకొని అర్ధరాత్రి విచారణ నిమిత్తం ఖమ్మం, జిల్లా కేంద్రానికి తరళించారు. దీనిపై పూర్తి వివరాలు సేకరించిన పోలీసులు విచారణ అనంతరం తిరిగి ఇంటికి పంపించారన్నారు. కాగా కిడ్నాప్ అయ్యాడంటూ సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో స్థానికులు, బందువులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు వెళ్లిన వ్యక్తి క్షేమంగా ఇంటికి రావడంతో రెండు రోజుల ఉత్కంఠకు తెరపడినట్లయింది.




## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయపర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో ఇటీవల చెడుపాక కుమారస్వామి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించగా చెడుపాక ప్రణయ్ దశదినకర్మలో అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో ఆ కుటుంబ సభ్యులను కలిసి వారి కుమారుడి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళ్లర్పించారు. అంబేద్కర్ సంఘం వారి కుటుంబానికి రూ6వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత మల్లేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఐత సంపత్, ఐత సోమయ్య, పిరాని కుమారస్వామి, కొండేటి సూరి, మంద కుమార్, మంద రమేష్, ఐత ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతుల సమావేశం



రాయపర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో రైతులు సమావేశం నిర్వహించారు. పొలం దున్నటం, వారి నాటు, వరికోత మిషన్ పత్తి ఏరటం కూళ్లు, గ్రామస్తుల సమక్షంలో నిర్ణయించారు. వరికోత టూ వీలర్ రూ.1900, ఫోర్‌వీలర్ రూ2800 ఎకరం పొలం ట్రాక్టర్ దున్నకం రూ.5000 ఎకరం నాటుకు రూ.4000 ప్రతి ఏరటం ఒకరికి రూ.250 చొప్పున నిర్ణయించారు. గ్రామంలోని ప్రతి ఒక్క రైతు నష్టపోకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ పెద్ద కుందూరు వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బోనగిరి ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వద్దు క్యారి బ్యాగ్ ముద్దు



రామడుగు ప్రబాతవార్త:

ప్లాస్టిక్ కవర్లతో ప్రాణాంతక వ్యాదులు వస్తాయని అందుకోసం ప్రజలు ప్లాస్టిక్ వాడకుండా క్యారి బ్యాగులను వాడాలని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట రాంరెడ్డి కోరారు. అదివారం గ్రామంలో మటన్, చికెన్ దుకాణాలను సందర్శించి వినియోగదారులకు ప్లాస్టిక్ బ్యాగులను వాడకూడదని అవగాహాన కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్లాస్టిక్‌ను నిషేదించినప్పటికి ప్రత్యామ్నయ చర్యలు చేపట్టడం లేదని గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే పోలీస్‌లు ప్లాస్టిక్‌నువాడేవారిపై కేసులునమోదు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## తెల్ల బంగారానికి తెగులు

### - రోజు కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలు



పరకాల– ప్రభాతవార్త:

వరుసగా కురుస్తున్న వర్షాలకు రైతులకు కునుకు లేకుండా వర్షాలకు పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. వేసిన పత్తి, మొక్కజొన్న పంటలు కురిసిన వర్షాలకు దెబ్బతిన్నాయి. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లోని పొలాలు నీటిలో మునగడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో గురవుతున్నారు. వానకాలం సీజన్ ప్రారంభంలో వర్షం కోసం నిరీక్షించిన రైతులు ప్రస్తుతం వర్షలు కురుస్తున్న వెంటనే భయపడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా వర్షాలు భయపడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా వర్షాలు కురుస్తుండడంతో పత్తి, మొక్కజొన్న పంటలు ఎదగలేకపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. మరోవైపు పంటలు తెగుళ్లు సోకడంతో రైతుల క్రిమిసంహారక మందును పిచికారి చేస్తున్నారు. పత్తి మొక్కజొన్న పంటలకు పూతరాలుతున్నాయి. అంతేకాకుండా ఎడతెరిపిలేని వర్షాలతో కలుపుతీత పనులు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. వర్షాలు మరికొద్ది రోజులు పడితే పూర్తిగా చెబ్బతినే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి భరోసా

పరకాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త



పరకాల మున్సిపల్ 9వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో కడారి భాస్కర్ మృతిచెందగా విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణఆరి స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆదివారం మృతి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణ ఆర్థిక సహాయం 50 కిలోల బియ్యం అందజేసి ఆ కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు. ఆయన వెంట బిజెపి నాయకులు సంఘ పురుషోత్తం, దార్న నారాయణదాసు, వార్డు ప్రజలు గులంపురం రాజు, విజయ్, శ్రావణ , వెంకటేష్, శ్యామ్, లక్ష్మీ, రవి, మల్లేష్ పాల్గొన్నారు.

## బిజేపి బూత్ కమిటీ ఎన్నిక



రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని రంగసాయిపల్లి గ్రామంలో బిజేపి బూత్ కమిటి ఇంచార్జిగా మునిగంటి శ్రీనివాసచారిని ఏకగ్రీవంగా నియమించారు. ఈసందర్భంగా శక్తి కేంద్ర ఇంచార్జీ జిట్టవేణి అంజిబాబు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజేపి ప్రభుత్వం ఏర్పడబోతుందని యువకులు మహిళలు రైతులు బిజేపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ పార్టీని ప్రజలు చిత్తుగా ఓడిస్తారని అక్కడ బిజేపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట రవీందర్ జంగా రాజిరెడ్డి, నీలం రవి పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



రాయపర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మ్య్సకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్ అన్నారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో శనివారం పల్లె చెరువులో మత్స్యకారుల అభివృద్ధి కొరకు చేప పిల్లలను పోశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సర్పంచ్ చిక్కుడు శ్రీనివాస్, ఉపసర్పంచ్ కంకరబోయిన మొగిళి, ముదిరాజ్ కులస్తులు, దొంతరబోయిన సోమయ్య, అనిల్, దొంతరబోయిన రాజయ్య, అంజయ్య, రమంజం, రామదాసు, ముద్రబోయిన వెంకన్న, దొంతరబోయిన రామానుజం, దొంతరబోయిన యాదగిరి, ముద్రబోయిన రమేష్, వాకిటి స్వామి, అన్నెపు వెంకన్న, అన్నెపు ప్రభాకర్, అన్నెపు అంజయ్య, గ్రామస్తులు గజవెల్లి సోమయ్య, వశపాక కుమారస్వామి, పాల్గొన్నారు.

## తాళ్లపల్లి నర్సయ్య మృతి తీరని లోటు

### -మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు



రాయపర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

టిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమనాయకులు తాళ్లపల్లి నర్సయ్య మృతి టిఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటు అని పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన తాళ్లపల్లి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి. నయీమ్, ఉందాటి సతీష్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అద్యక్షుడు రెంటల గోవర్ధన్‌రెడ్డి, సర పంచ్‌లు చెడుపాక కుమార్, కర్ర రవీందర్‌రెడ్డి, కోదాడ దయాకర్‌రావు, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్‌రెడ్డి, సంది వంశీధర్‌రెడ్డి, ఎన్.సోమయ్య, కన్నెకంటి శ్రీనివాస్‌రెడ్డి, జగన్, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సుద్దాల పరామర్శ



రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ పంప్ ఆపరేటర్ దుట శంకరయ్య ఇటివలే గుండెపోటుతో మరణించగా ఆదివారం బాదిత కుటుంబాన్ని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, దుర్గంరాజేశం, యువమోర్చా మండల అద్యక్షులు దురుశెట్టి రమేష్, దళిత మోర్చా మండల అద్యక్షులు చంటి జితేందర్, సీనియర్ నాయకులు జిట్టవేణి అంజిబాబు, ముదిగంటి బాపురెడ్డి, బండారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు జాతీయ స్థాయి అవార్డులు ఇవ్వడం గర్వకారణం




ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

భారతదేశానికి గర్వకారుణమైన వ్యక్తి దివంగత రాష్ట్ర పతి భారతరత్న అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఉపాధ్యాయులకు జాతీయ అవార్డులతో సంత్కరించడం గొప్ప విషయమని కాకతీయ యూనివర్సిటి ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. దివ్యాంగులకు స్ఫూర్తి అయిన వెనిశెట్టి రవికుమార్ అధ్యఓతన ఈ కార్యక్రమము నిర్వహించారు. వెనిశెట్టి రవికుమార్ హాస్యబ్రహ్మ శంకరనారాయణ మీద రచించిన నేనెరిగిన శంకరన్న అనే గ్రంధాన్ని ఉపకులపతి ఇతర అతిథులు కలిసి ఆవిష్కరించారు. శంకర్‌నారాయణ హాస్యబ్రహ్మగా పేరుగాంచారని అనేక దేశాల్లో తెలుగువారిని తన హాస్యంతో రంజింప చేశారని తెలిపారు. ఆదివారం ఉదయం వెనిశెట్టి జగదీశ్వరయ్య మెమోరియల్ సేవా సమితి నిర్వహించిన ఈ కార్య క్రమంలో కర్ణాటక తమిళనాడు కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా నుంచి వచ్చిన ఉపాధ్యా యులకు అంత ర్జాతీయ స్థాయి అవార్డులను అంద జేశారు. ఆచార్య తాట కొండ రమేష్ మాట్లాడుతూ జాతీయ స్థాయి అవార్డు పొందిన అధ్యాపకులకు మరింంత బాధ్యత పెంచుతుందని తెలిపారు. శంకర్‌నారాయణ హాస్య చలోక్తులు విసిరారు. అవార్డులు వారిలో కర్ణాటక నుంచి ఆర్‌ఎస్ ఉషారాణి, రవిచందరెడ్డి, తమిళనాడు నుంచి ఎస్. యజ్ఞశేఖర్, కేరళ నుంచి వీరన్ కుట్టి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో పో గల చందర్‌ఆచార్య విజయలక్ష్మి, ఎం.సత్యానా రాయణ,వీ. రవీందర్,ఎస్. రాజయ్య, పి.లతితా రాణి,ఆచార్యఉష రాణి, ఈశ్వరయ్య,శ్రీనివాస్,శరత్‌కుమార్,రఘు తరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ వన్ ప్రిలిమినరి పరీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండ జిల్లాలో గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంతా ప్రిలిమ్స్ ముగిసిందని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు పేర్కొన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా చక్కగా సహకరించారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరనంలో పరిక్ష జరిగేలా అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరీక్ష కేంద్రాలలో 21025 మంది అభ్యర్థులకు గాను 16605 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అయ్యారని 4420మంది అప్సెంట్ అయినట్లు ఆయన పేర్కొన్నారు.



# గీసుగొండ మండలంలోనాగుర్ల సుడిగాలి పర్యటన

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

గీసుగొండ మండలంలోని తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషనర్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సుడిగాలి పర్యటన చేశారు. ఇటీవల విశ్వనాథపురం గ్రామానికి చెందిన బూరపాటి సమ్మయ్య పరమవదించగా వారి కుటుంబాన్ని, కొమ్మాల గ్రామానికి చెందిన దండు గూడెం మల్లయ్యల కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. కొమ్మాల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఊట్ల బాపురెడ్డి ఇటీవల కాలంలో బైపాస్ సర్జరీ చేసుకున్న విషయం తెలుసుకొని అతన్ని పరామర్శించారు. విశ్వనాథపురానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కూచన సాంబయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాదపడుతూ పక్షవాతం వచ్చిందని తెలుసుకొని వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధర్మారం గ్రామానికి టిఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి చెందిన గంగుల రమేష్ కాలు ఆపరేషన్ అయిన విషయం తెలుసుకొని అతన్ని అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నన్ను నమ్ముకున్న వాళ్లకు అండగా ఉంటానని, ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానని ఎల్లప్పుడు మీకు తోడుగా ఉంటూ, కంటికి రెప్పలా కాపాడుకుంటాని ఉద్యమకారులను తన కడుపులో పెట్టుకొని చూసుకుంటానని అన్నారు. బాదిత కుటుంబాలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎనుమాములుల మార్కెట్ మాజీ డైరెక్టర్, ఉద్యమకారుడు గుర్రం రఘు, గీసుగొండ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు కొంగ సురేందర్, కోలబోయిన ప్రభాకర్, రవీందర్, క్రిష్ణ, కొంగర స్వామి, కానుగంటి స్వామి, పసునూరి రమేష్, ఏపూరి మాధవరెడ్డి, రాజు, చందర్‌రెడ్డి, కొండం కుమారస్వామి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మల్లేశం

చందుర్తి, ప్రభాతవార్త



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొజ్జ మల్లేశంను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బొజ్జ మల్లేశం మాట్లాడుతూ తన నియామకానికి తోడ్పడిన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయుటకు తనవంతుగా కృషిచేస్తానన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తామన్నారు.

# కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త :

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి అన్నారు. వేములవాడ పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో వేములవాడ అర్బన్, రూరల్ మండల సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి, జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా కన్వీనర్ వారాల దేవయ్య పాల్గొనగా కళాకారులు దాదాపు రెండు గంటల పాటు గీతాలను ఆలపించారు. అనంతరం వేములవాడ అర్బన్, రూరల్ కళాకారుల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కో కన్వీనర్‌గా గజ్జెల రమేష్, అర్బన్ మండల అధ్యక్షుడుగా మానువాడ లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులుగా వెంపటి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వెదిరె రవి, సహాయ కార్యదర్శిగా గుమ్మడి రాజేశం, కోశాధికారి, సాంస్కృతిక కార్యదర్శిగా దండు రాజమల్లయ్య ఎన్నికయ్యారు. అలాగే రూరల్ మండల సాంస్కృతిక కళా సంస్థ అధ్యక్షులుగా బొడ్డు నారాయణ, ఉపాధ్యక్షులుగా సోమినేని బాలు, అన్నాడి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా పొత్తూరి దాసు, సహాయ కార్యదర్శిగా కంటి మల్లయ్య, కోశాధికారిగా చల్ల రాములు, సాంస్కృతిక కార్యదర్శిగా జోసెఫ్, చంద్రగిరి శేఖర్, చింతకింది మల్లేశం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో దాదాపు వంద మంది కళాకారులు పాల్గొన్నారు.




# నేడుకేయూ ఆరోగ్యకేంద్రంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 16, ప్రభాతవార్త:

కేయూ ఆరోగ్యకేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌గా (మేల్ అండ్ ఫిమేల్) పనిచేసేందుకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు అక్టోబరు 17(సోమవారం) మధ్యాహ్నం 4గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమతమ ఎంబీబీఎస్ అర్హతతో హాజరు కావచ్చునని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.35వేలు, కన్సాలిడేట వేతనం ఉంటుందని, పూర్తిగా కాంట్రాక్టు విధానం, టెంపరరిలోఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, అనుభవంతో హాజరు కావచ్చునన్నారు.

# తట్ల మహేందర్ కుటుంబానికి మాజీ స్పీకర్ ఆర్థికసాయం

శాయంపేట, అక్టోబరు 16, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి ఇటీవల మరణించిన టీఆర్ఎస్వీ శాయంపేట మండల అధ్యక్షుడు తట్ల మహేందర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారికుటుంబానికి శాయంపేట సర్పంచ్ కందకట్ల రవి చేతుల మీదుగా ఆదివారం రూ.12,500 ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాననితెలిపారు. వారి వెంట బీఆర్ఎస్వీ రాష్ట్రనాయకులు కొమ్ముల శివ, పొడిశెట్టి గణేష్, బాసాని సుధారాణి, మెరగుత్తి కర్ణాకర్, ఎండి.రాజ్‌మహ్మద్, కోలమచ్చయ్య, సామల బుజ్జన్న, మారపల్లి సదానందం, పరికిరాల స్వామి, పోచాలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌తోనే జనరంజకమైన పాలన

కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌తోనే జనరంజకమైన పాలన సాధ్యమని కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. 19వ డివిజన్ బిసి కాలనీ మల్లారెడ్డి తిరుపతి ఆధ్వర్యంలో బిసి కాలనీ యూత్ 20 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రామగుండం కార్పొరేషన్ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్ నివాసంలో ఆదివారం వారికి కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సీతంపేటలో హోమియోచీ వైద్య శిబిరం

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలోని సీతంపేట గ్రామంలో నేడు హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హోమియా మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి తెలిపారు. సీతంపేట గ్రామంలోని ప్రజలు హోమియా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

# నర్సంపేట వార్త

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మద్దికాయల ఓంకార్




**నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి మద్దికాయల ఓంకార్ అని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎండి.రాజాసాహెబ్ అన్నారు. ఆదివారం ఆయన అమరజీవి మద్దికాయల ఓంకార్ వర్ధంతి పక్షోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నిస్వార్ధ కమ్యూనిటీ మార్క్సిస్టు మహానేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ 14వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 17 నుండి 31 వరకు జరిగే పక్షోత్సవాలను జయప్రదం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ రాజమౌళి, ఖానాపురం మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి, నల్లబెల్లి కార్యదర్శి సంగతి మల్లికార్జున్, నెక్కొండ మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లాకార్యదర్శి జన్ను రమేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణి



**చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో బాధిత కుటుంబానికి స్థానికులు ఆదివారం బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన నీలం ఉప్పలమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్ పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం తనవంతు సహాయంగా 50 కిలోల బియ్యం అలాగే మాదారపు చరణ మరో 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ముదిరాజ్ కుల సంఘాల ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మాదారపు చంద్రయ్య, దాసరి చిన్నకట్టయ్య, కుక్కల చెన్నమల్లు, తాడెం ప్రభాకర్, దాసరి అశోక్, మెడబోయిన కేశవులు, కుక్కల అశోక్, అఖిల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఊడ్గుల

**నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవాం**

మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన మైలగాని శివయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ బాదితుని వద్దకు చేరుకొని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జిలు ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## బస్టాండ్ ప్రారంభానికి నేడు మంత్రి రాక




**చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్టాండ్ ప్రారంభానికి రాష్ట్ర పౌరసరఫరాలు, బీసీ సంక్షేమ శాఖా మంత్రి గంగుల కమలాకర్ వచ్చినట్లు నిర్వాహకులు వేములపల్లి రాజు తెలిపారు. స్థానిక పాతముగ్ధుంపురం గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై ఇదే గ్రామానికి చెందిన వేములపల్లి మొగిళి మోమోరియల్ ఫౌండేషన్ పేరా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు ఆధ్వర్యంలో గత ఆగస్టు 20న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా నిర్మానానికి భూమిపూజ చేయించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి అయి ప్రారంభానికి సిద్ధం చేశారు. ఇందుకు గాను ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వస్తున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజు పేర్కొన్నారు.

## సమాచార హక్కు అందరి బాధ్యత



**నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సంస్థ అమల్లోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో రాష్ట్ర కమిటి ఆదేశానుసారం డివిజన్ అధ్యక్షులు హింగోలి అశోక్‌రావు అధ్యక్షతన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని జవాబుదారి తనంపై మరింత పారదర్శకత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి రహిత పాలనకై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని ఈ నేపథ్యంలో సమాచార హక్కుచట్టం పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులు కేక్‌కట్ చేసి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సుధాకర్, డివిజన్ యూత్ అధ్యక్షులు అడ్డ సతీష్, మండల అధ్యక్షులు రగుసాల నగేష్, అనుముల నరేష్, పోలె యువరాజు, సంతోష్, ఈద సురేందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలుగా శైలజ

**ఖానాపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ మహిళా మండల కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య తెలిపారు. మహిళా మండల పార్టీ అధ్యక్షురాలుగా కుందనపల్లి శైలజ ప్రధాన కార్యదర్శిగా కాంతమ్మ, ఉపాధ్యక్షురాలుగా సుగుణలను ఎన్నుకొని నియామక పత్రాలను ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడ పూలు, భారతి, ఉపసర ్పంచ్ మేడిద కుమార్‌లతో పాటు రమేష్, నాగార్జున్‌రెడ్డితో పాటు పాల్గొన్నారు.

## శివరామశాస్త్రీకి నివాళ్లర్పించిన దొంతి

**నెక్కొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన బూరుగుపల్లి శివరామశాస్త్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అవోక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రాచకొండ రఘు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రావుల మైపాల్‌రెడ్డి, సింగం పశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు అండ సీఎం రిలీఫ్‌ఫండ్

### ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్‌ఫండ్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సీఎం క్యాంపు కార్యాలయంలో రూ.6లక్షల 50వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణి చేశారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరంలా మారింది. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ అండ్ ఎల్‌వోసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చున్నారు. తెల్ల రేషన్ కార్డు (లేదా) ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. నేడు నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 14మంది లబ్ధిదారులకు రూ.6లక్షల50వేల విలువైన సీఎంఆర్ఎస్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మంత్రికి సంస్కృతి ఫౌండేషన్ ఆహ్వానం



**చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

సంస్కృతి ఫౌండేషన్ చేపడుతున్న పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలంటూ ఆ సంస్థ ఛైర్మన్ నన్నెం రాజ్యలక్ష్మి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసులు కర్నాటక మంత్రికి విన్నవించుకున్నారు. సంస్కృతి ఫౌండేషన్ తమ కార్యక్రమాలను కర్ణాటక రాష్ట్రంలో చేపడుతున్న నేపథ్యంలో ఇందుకు రావాలంటూ నిర్వాహకులు ఆ రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి ఆరాగా జ్ఞానేంద్రను కలిసి ఆహ్వానించి పలు విషయాలపై చర్చించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వచ్చేందుకు అంగీకరించినట్లు వారు పేర్కొన్నారు.

## ఇంటి నిర్మాణానికి గ్రామస్తులు ఆర్థికసహాయం



**నర్సంపేట,అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలోని కోట రాజు అనే గ్రామస్తుడికి తల్లిదండ్రులకు అకాలంగా మృతిచెందగా రాజు అంగవైకల్యంతో ఒంటరిగా జీవిస్తూ కాలం సాగిస్తున్న క్రమంలో తన ఇల్లు కృంగిపోవడంతో చూసి చెలించిన గ్రామస్తులు తనకు ఆర్థిక సాయంగా ఇంటిపై కప్పు (రేకుల) నిర్మాణానికై 14వేల రూపాయలు, 50 కిలోల బియ్యం, తదితర సామాన్యులు అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో కృపాకర్, పెండ్యాల ప్రభాకర్, చందావత్ ఈర్య, చల్ల రామచందర్‌రెడ్డి, చింతకాయల మహేందర్, బైరగోని రాజు, వెల్దండి జ్యోతిబాస్, ఎగ్గడి సదానందం, మండ కార్తీక్‌గౌడ్, ఇరుకు రవీందర్, కోల రాజుకుమార్, పెండ్యాల సదానందం, వెల్దండి మధు, వెద్దండి మార్కండేయ, సింగం భాస్కర్ పాల్గొన్నారు.

# ఆ మురికి కూపాలు... దోమలకు నైవేద్యం!



## రోగాల యమకూపాలు

**పరకాల– ప్రభాతవార్త**

వర్షపు నీరు ఒక్క చుక్క ఎక్కడా నిలువకూడు. వర్షపు నీరు నిలువకుండా డ్రేనేజిలోకి చేరేలా పనులు చేయాలి... ఇది పరకాల పురపాలక సంఘం కమీషనర్ మాట అయినప్పటికీ పరకాల పురపాలకంలో 22 కౌన్సిలన్ స్థానాలలో పలు ప్రాంతాల్లో బురద గుంటలు సాక్షాత్కరిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ లేక వంపు ప్రాంతాల్లో వర్షపు బురద నీరు నిలిచిపోయి కంపు కొడుతున్నాయి. ఆ మురికి కూపాలు దోమలకు నైవేధ్య కేంద్రాలుగా మారాయి. దీంతో ఆయా ప్రాంతాల వాసులు అనేక రకాల రోగాల భారిన పడుతున్నారు. కొందరు వాంతులు విరోచనలాలతో మరికొందరు పలు రకాల జ్వరాలతో, అలాగే కాళ్ళు నొప్పులు, ఒంటి నొప్పులతో అవస్థలు పడుతు న్నామని చెబుతు న్నారు. అయినప్పటికి పురపాలకులు ఆ మురికి కూపాల్లో దోమలను నివారించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమీషనర్ లోతట్టు ప్రాంతాలను సందర్శించి పరిశీలించినప్పటికి ఇప్పటి వరకు ఒక్క ప్రాంతంలో కూడా సమస్యలను నివారించిన దాఖలాలు లేవని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. మమతానగర్, శ్రీనివాస కాలనీ, మాదారం కాలనీ లాంటి లోతట్టు ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాలలోని మురికి నీటి కూపాల నీటిని డ్రైనీజీలో ప్రవహించే అవకాశం ఉన్నప్పటికి వర్షాకాలం పూర్తి కావస్తున్న తీసుకున్న చర్యలు



శూన్యం. ఇది కమీషనర్ విధి నిర్వాహణకు సాక్షాత్కరిస్తోందని ప్రజలు ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. పురపాలకులు ఒక్క రోజన్న నిజాయితీగా పని చేస్తే ప్రజల సమస్యలు కొన్ని అయినా పరిష్కారమవుతాయని పలువురు పేర్కొంటున్నారు.

# రోడ్ల అభివృద్ధి లేదంటూ తండావాసుల నిరసన



**కేసముద్రం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

తమ తండా రోడ్ల అభివృద్ధిని పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ మండలంలోని భూక్యారాంతండా శివారులోని అవుసలితండా వాసులు తమ నిరసన తెలిపారు. అవుసలితండాలో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ తండాకు చెందిన వార్డు సభ్యులు, నాయకులు బురదమయమైన రోడ్డును పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ తమ తండాలో నేటి వరకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ ఇబ్బందులను ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నూతన పాలకవర్గం ఏర్పడి మూడేళ్ల కావస్తున్నా తండా అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని వాపోయారు. వీధిదీపాలు, మంచినీటి సౌకర్యాలు కూడా సరిగా లేవని ఆరోపించారు. ఇప్పటికైనా తమ గోడు పట్టించుకొని తండాను అభివృద్ది చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వార్డు సభ్యులు తునుగోరు మంగమ్మరతన్‌సింగ్, వాంకుడోతు కృష్ణ, టిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు జాటోతు వాల్యతో పాటు వాంకుడోతు హర్యా, బాల్‌సింగ్, బాలు, తిరుపతి, నర్సమ్మ, జాటోతు రమేష్ పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## రూ.7.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పరకాల, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం పరకాల నియోజకవర్గంలోని దమెర మండలం పులుకుర్తి గ్రామంలో రూ.7 కోట్ల 50లక్షలతో నూతన తారు రోడ్డు, రూ. 20.00 లక్షలతో మహిళ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, తెలంగాణ రాస్ట్రంలో ఉన్న ప్రతి బిడ్డను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసిఆర్ చూస్తున్నారని కానీ బిజెపి ప్రభుత్వ కుట్ర పూరితమైన రాజకీయాలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిందని, ఉచిత పథకాలు రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని, ముసలవ్వలకు అండగా నిలిచిన పెన్షన్‌లకు ఎందుకు రద్దు చేయాలో బిజెపి నాయకులను ప్రజలు ప్రశ్నించాలన్నారు. పులుకుర్తి గ్రామంలోనే పెన్షన్‌లకు దాదాపు 10లక్షల రూపాయల పైగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని, రైతాంగంకు అండగా నిలిచి రైతుకు భరోసాగా రైతుబంధు, రైతుబీమా అందిస్తున్న ఏకైక నాయకుడు కేసిఆర్ అని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు కోసం ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్‌లు అందచేస్తామని హామి ఇచ్చారు. మహిళల కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదగాలని వారి కోసం ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు. సీఎం కేసిఆర్ మార్గదర్శకంలో మంత్రి కేటిఆర్ సహకారంతో పరకాల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే అభివృద్ధికి బాటలు వేస్తూనేడు రోడ్లు, మహిళ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమని, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని తెలిపారు. తారు రోడ్ల నిర్మాణంలో అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని అధికారులు ఆదేశించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పూఇర్త చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుశవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. అన్ని వేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌళిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీ, జడ్పిటీసీ, ఆయా శాఖల అధికారులు వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రైవేటు పనులకు పంచాయతీ ట్రాక్టర్



**కేసముద్రం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

పల్లెలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతికి ట్రాక్టర్లను మంజూరు చేస్తే వాటిని కొన్ని చోట్ల గ్రామ అభివృద్ధికి కాకుండా సర్పంచ్‌లు తమ స్వంత పనులకు ఉపయోగించుకుంటున్నారని మండలంలోని పలు రగామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాలలోని చెత్తను డంపింగ్ యార్డులకు తరలించడంతో పాటు హరితహారం, ప్రకృతి వనాల నిర్వహణ కొరకు ఈ ట్రాక్టర్లను ఉపయోగించాల్సి ఉంటుందని, ప్రభుత్వ లక్ష్యానికి భిన్నంగా సర్పంచ్‌లు కొందరు తమ స్వంత అవసరాల కొరకు పంచాయతి ట్రాక్టర్లను యధేచ్చగా ఉపయోగించడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని లాలుతండాలో చోటు చేసుకున్న సంఘటనే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. అధికార పార్టీకి చెందిన ఆ గ్రామ సర్పంచ్ పంచాయతి ట్రాక్టర్‌ను తమ స్వంత పనులకు వాడుకుంటున్నాడని స్థానికులు ఆరోపించారు. పంచాయతి ట్రాక్టర్‌తో నిరంతరం ఒక వ్యక్తికి మొరం తరలిస్తున్నారని, ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన ట్రాక్టర్‌ను ప్రైవేటు పనులకు ఎలా ఉపయోగిస్తారని ప్రశ్నించారు. అధికారులు ఈ వ్యవహారంపై విచారణ జరిపి భాధ్యులపై చర ్యలు తీసుకోవాలని తండావాసులు డిమాండ్ చేసారు.

# ఆవుపేడతో తయారుచేసిన ప్రమిదలు శ్రేష్టం

**నెల్లికుదురు,అక్టోబర్ 16,ప్రభాతవార్త**

దీపావళి పర్వధినాన్ని పురష్కరించుకుని కాలుష్య రహితమైన అవుపేడతో తయారు చేసిన ప్రమిదలను వాడడం ఎంతో శ్రేష్టమైనదని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో దీపావళికి దీపాలను వెలిగించుకోవడానికి గాను ఆవుపేడతో తయారుచేసిన ప్రమిదలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా గోశాల ఫెడరేషన్ తరుపున లక్షలాధి ఆవుపేడతో తయారు చేసిన ప్రమిదలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 50గోశాలల్లో వెయ్యిమంది మహిళలతో ప్రమిదలను తయారుచేపించి, పంపిణీ చేస్తున్నామన్నారు. ఆవుపేడతో తయారు చేసిన ప్రమిదల ద్వార ఏలాంటి వాతావరణ కాలుష్యం ఉండదన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరం పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే, ఈలాంటి కాలుష్య రహిత ప్రమిదలను వాడటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ప్రజాసంఘం అధ్యక్షులు కిషన్‌ఫవార్, భారత్ మంజుదర్ లేబర్ యూనియన్ నాయకులు, వైస్ ప్రసిడెంట్ డాక్టర్ కె రంగారావు, కేతీశ్వర్ సీ ్వట్స్‌హౌజ్ యజమాని ప్రోహిత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### నర్సింహులపేటలో.....

**నర్సింహులపేట :** మండలంలోని జయపురం గ్రామ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 10మంది పేద రైతులకు 20లేగ దూడెలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివపార్వతి గోశాల అధ ్యక్షులు సుధాకర్, డాక్టర్ రంగారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# అన్ని వర్గాల ప్రజలు బీజేపి వెంట

## మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడెం మండలం ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం దామెర, భీమనపల్లి, కమ్మగూడెం గ్రామాల్లో బీజేపి అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా వారి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మితో కలిసి బీజేపి రాష్ట్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు వివేక్ వెంకటస్వామి, కరీంనగర్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తులా ఉమాదేవితో ఎన్నికల ప్రచారంలో బీజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పాల్గొని అన్ని వర్గాలను కలుపుకుపోతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బీజేపి నాయకులు మార్టిన్, యోగానంద్, ముఖ్య



# మంచినీటి పైపు లీకేజీలతో అవస్థలు

ప్రభాతవార్త, వరంగల్

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 20, 21వ డివిజన్లను కలుపుతూ ఎల్బీనగర్ కూడలిలో దాదాపు నాలుగు చోట్ల మంచినీటి పైపు లీకేజీలతో చిన్నపాటి చెరువును తలపిస్తున్నాయి. ముఖ్యంగా మంచినీటి పైపుల కోసం తవ్వకాలు, ఐమాక్స్ లైట్ నిర్మాణం కోసం తవ్వినటువంటి తవ్వకాలతో కూడలిలో పలుచోట్ల మంచినీటి పైపులు లీకేజీల కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నెలలు గడిచిన స్థానిక కార్పోరేటర్లు స్పందించకపోగా, బల్దియా అధికారులు కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా వాహనదారులు పిల్లలను స్కూల్స్ తీసుకువెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అంతేకాకుండా మంచినీటి పైపుల లీకేజీలతో మురుగు కాలువ నీటితో కలవడంతో మంచినీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, అలాగే వృద్ధులు, మహిళలు పాదాచారులు, స్థానికులు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు డివిజన్ ప్రజలు స్థానిక కార్పోటర్‌కు మొరపెట్టుకోగా కూడలిలో ఇటువైపు తనదిగా అటువైపు వేరొక డివిజన్ కార్పోరేటర్‌దిగా చెబుతూ కాలయాపన చేస్తున్నారని, అలాగే స్థానికులు ఓ కార్పోరేటర్‌తో సమస్య గురించి ప్రస్తావించగా లీకేజీ పైపుల మరమత్తుల కోసం బల్దియాలో నిధుల కొరత ఉందని బల్దియా ఉన్నతాధికారి తెలిపారని ఇదే కారణంతో కాంట్రాక్టర్లు మరమ్మత్తులు చేయలేకపోతున్నారని సదరు కార్పోరేటర్ తెలపడం జరిగింది. ఇప్పటికైనా స్థానిక కార్పోరేటర్లు, బల్దియా అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మంచినీటి పైపుల లీకేజీలకు శాశ్వత మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.





## ప్రభుత్వ రోడ్డును ఖబ్జా చేస్తే సహించేది లేదు



ఖిలావరంగల్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ 40వ డివిజన్ పరిధిలోని ఉర్సు బైపాస్ రోడ్డు నుంచి ముకుంద లే ఔట్‌కు వెళ్ళే 60 ఫీట్ల దారిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఖబ్జా చేసి దారికి అడ్డంగా కందకం తవ్వి ప్రయాణికుల రాకపోకలను అడ్డుకుంటున్నారని ఖబ్జా అయిన ప్రదేశాన్ని ఆదివారం మహాత్మజ్యోతిరావుపూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్, స్థానికులతో కలిసి సందర్శించి అనంతరం మాట్లాడుతూ 1975 మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా ఉర్సు బైపాస్ రోడ్ అవంత గ్రాండ్ హోటల్ నుంచి రంగశాయిపేట బక్కి వాడ వరకు 60 ఫీట్ల దారి ప్రస్తుతం గూగుల్‌లో కూడా కనిపిస్తుందని మంజునాథ లేఔట్ డీపీ నెం. 28/2007, ముకుంద లేఔట్ డీపీ నెం. 53/2020లలో ఈ 60 ఫీట్ల దారిని చూపెడుతూ అనుమతులు ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం కొందరు రియల్టర్లు ఆ దారిని మూసి బైపాస్ రోడ్‌కు ఆనుకొని ఉన్న కొన్ని కోట్ల రూపాయల విలువ కలిగిన భూమిని ఖబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కుడా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఖబ్జాదారులు తీసిన కందకాన్ని చదును చేసి ప్రయాణికుల రాకపోకలను పునరుద్ధరించాలని కేడల ప్రసాద్ స్థానికులతో కలిసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త సూరం నిరంజన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పాల రవికుమార్, బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు అయితం నగేష్, బీసీ నాయకులు మప్ప ప్రభాకర్, తుల్సేగారి రాజు కుమార్, బిక్షపతి గౌడ్ గట్ల శరత్ కుమార్, గుగులోతు బాలాజీ, చింతం శ్రీకాంత్, చింతం నవీన్, విజయ్, రాహుల్, వీరన్న, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

# తాటికాయలలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కడియం

ధర్మసాగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని తాటికాయల గ్రామంలో పెద్దమ్మతల్లి గుడి మొదటి వార్షికోత్సవ వేడుకలు, బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజారుల వేద మంత్రాలతో గుడిలో హోమం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముదిరాజ్ కుల బాంధవులు అంత పూజ కార్యక్రమంలో పాల్గొని, మొక్కులు సమర్పించుకున్నారు. సాయంత్రం పెద్ద ఎత్తున బోనాలు చేసి పెద్దమ్మ తల్లికి సమర్పించారు.

### దాతలకు సన్మానం చేసిన ఆలయ కమిటీ

పెద్దమ్మతల్లి గుడి ప్రథమ వార్షికోత్సవం, బోనాలు సందర్భంగా ఉదయం పూజ కార్యక్రమాల అనంతరం గుడి నిర్మాణానికి సహకరించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ కుల పెద్దలు ఘనంగా శాలువాలతో సన్మానించి, మెమోంటోలు అందజేశారు.

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కడియం

తాటికాయల గ్రామంలో ఆదివారం జరిగిన పెద్దమ్మతల్లి బోనాల పండగకు ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి హాజరై పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాటికాయల గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారికి అష్టఐశ్వర్యాలు కలగాలని పెద్దమ్మతల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికాయల సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెసరు రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ తోడేటి ప్రసాద్, ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు పెసరు బొందయ్య, మత్స్య శాఖ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెసరు సదానందం, వార్డు సభ్యులు పెసరు రవీందర్ (జేసీబీ), పెసరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

### వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన 70మంది యువకులు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జంగా రాఘవరెడ్డి

ధర్మసాగర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 70మంది యువకులు డీసీసీబీ మాజీ చైర్మన్, జనగామ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ రాహుల్ పాదయాత్రకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జిపు ప్రసాద్ మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగాపురం ఇందిరా ఆదేశాల మేరకు, జంగా రాఘవరెడ్డి సమక్షంలో 70 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు రొండి రాజు, జాలిగపు వనమాల సారయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు బొడ్డు లెనిన్, గ్రామశాఖ అధ్యక్షులు జాలిగపు దుర్గయ్య, పెద్దపెండ్యాల గ్రామశాఖ అధ్యక్షుడు కొత్తపల్లి బిక్షపతి, కొలిపాక గణేష్, గంగారపు శ్యామ్, ఇమ్మడి వినోద్ తదితరులు పాల్గొన్నారు.






# మునుగోడులో జనంతో జోరుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రచారం

### గులాబీ నాయకత్వానికి జన నీరాజనం



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

మునుగోడులో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. చౌటుప్పల్ 19వ వార్డులో ఆయన గడప గడపకు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ప్రతి గడపకు వెళ్లినపుడు తమకు టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మీ, ఫింఛన్లు ఇలా ఏదో ఒక రూపంలో లబ్ధి జరిగిందని, తాము రాష్ట్ర టీఆర్ఎస్ నుంచి జాతీయ పార్టీగా ఆవిర్భవించిన బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని వారు ఎమ్మెల్యే నరేందర్‌కు హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చౌటుప్పల్ 14, 19 వార్డుల ఇంచార్జ్‌నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రతీ గడపను తాకాయని, ప్రచారానికి వెళ్తే ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి సంతోషంగా ఉందన్నారు. ఒక 18వేల కోట్ల కాంట్రాక్టరుకు మునుగోడు ప్రజల ఆత్మగౌరవానికి జరుగుతున్న పోరాటమిదన్నారు. తెలంగాణకు అన్యాయం చేస్తున్న బీజేపి పంతన చేరిన రాజగోపాల్ రెడ్డికి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని, బీజేపికి తగిన బుద్ధి చెప్పి టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి, స్థానిక ముఖ్య నాయకులు, ఇంచార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్డి సంగం అధ్యక్షులుగా జితేందర్ రెడ్డి



ఎల్కతుర్తి, అక్టోబర్ 16, ప్రభాతవార్త


మండల కేంద్రంలో రెడ్డి సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కొమ్మిడి జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా సురవరం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మిల్కురి తిరుపతి రెడ్డి, కోశాధికారిగా ఏడెల్లి రమణ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా నాల్లా రాజిరెడ్డి, డైరెక్టర్‌లుగా కొమ్మిడి రాజిరెడ్డి, ఏడెల్లి రాంసుధాకర్ రెడ్డి, పెండ్యాల మహేందర్ రెడ్డి, కొమ్మిడి రమణా రెడ్డి, బొమ్మినేని కృష్ణా రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా కొన్నె దేవేందర్ రెడ్డి, ముఖ్య సలహాధారుగా నల్లాల మల్లారెడ్డి, కొమ్మిడి రాజిరెడ్డి, దండ దేవేందర్ రెడ్డి, నియమితులయ్యారు .అధ్యక్షుడు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సోదరులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెడ్డి సంక్షేమానికి కృషి చేస్తూ కులస్థుల సహకారంతో ముందుకు వెల్తామని ఈ సందర్భంగా అన్నారు.

# ఐపీసీ చర్చ్ సంఘం అభివృద్ధికి కృషి చేయండి

పోచమ్మమైదాన్, అక్టోబర్ 16, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ పోచమ్మమైదానంలో ఆదివారం ఐపీసీ చర్చ్ సంఘం పెద్దలు చర్చి సమస్యలు, అభివృద్ధి విషయం గురించి 22వ డివిజన్ ఇంచార్జ్ గీతా విజయ్‌భాస్కర్ రెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐపీసీ చర్చ్ సంఘ పెద్దలు పాల్గొని చర్చి అభివృద్ధి అలాగే సమస్యల పరిష్కారం కోసంఇంచార్జ్ విజయ్ భాస్కర్ రెడ్డిని సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించి ఈ విషయాల గురించి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దృష్టికి తీసుకెళ్లి చర్చి సమస్యలు తీర్చడానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ చర్చి సంఘ పెద్దలు, దైవ సేవకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ఆపద సమయంలో తక్షణసాయం అందించేసంస్థ లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :

అవసరార్థులను ఆపదసమయంలో ఆదుకోవడంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన ఎప్పుడు ముందుంటుందని ఎల్‌సీఐఎఫ్ ఏరియా లీడర్ డాక్టర్ జి.బాబురావు అన్నారు. ఆదివారం కెఎల్‌ఎన్‌ఫంక్షన్‌హాల్‌లో జరిగిన గ్లోబల్ యాక్షన్ టీమ్, ఎల్సీఐఎఫ్ టీమ్ సభ్యుల సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కన్నపరశురాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్సిఐఎఫ్ ఫౌండేషన్‌కు మనం ఇచ్చిన దానికంటే ఆసంస్థ అధికంగా సేవాకార్యక్రమాలకు వితరణ చేస్తుందని వెల్లడించారు. ప్రతీ ఒక్క లయన్ మెంబర్ ఎల్‌సీఐఎఫ్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. 60రూపాయల వేతనంతో ప్రారంభమైన తన జీవితం ఈరోజు 300మందికి ఉపాధి కల్పిస్తున్నదని అందువల్ల తాను సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని బాబురావు వివరించారు. జిల్లాలో చక్కటి కార్యక్రమాలు చేస్తున్న గవర్నర్ కన్నా పరశురాములు వారి బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, 316డి జిల్లా మాజీ గవర్నర్ అనపరెడ్డి కోటిరెడ్డిపాల్గొని మాట్లాడగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గవర్నర్ కన్నా పరశురాములు గ్యాట్ కన్క్లేవ్ ఉద్దేశాలను వివరించారు. కార్యక్రమంలో లయన్స్ ఉపగవర్నర్ కుందూరు వెంకటరెడ్డి, మాజీ గవర్నర్లు ఆవుల గోపాలరావు, ఎస్.నరేందర్‌రెడ్డి, డాక్టర్ కె.రాజేందర్‌రెడ్డి, డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, వివిధ విభాగాల నాయకులు ఎన్.రవీందర్, ప్రభాకర్‌రావు, చంద్రగిరిప్రసాద్, అజిత్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, పి.హరికిషన్‌రెడ్డి,తాళ్లరవి, శ్రీరామ్ శ్రీనివాస్, చంద్రశేఖర్ ఆర్య, వేణుమాధవ్, జి.ప్రనమోద్‌కుమార్, ఆర్.వెంకన్న, కె.రాంగోపాల్‌రెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి జీఎం కార్యాలయానికి ఎమ్మెల్యే సండ్ర భూమి పూజ

సత్తుపల్లి, అక్టోబర్ 16 ,ప్రభాతవార్త:

కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలోని సత్తుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న జనరల్ మేనేజర్ కార్యాలయానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , సింగరేణి డైరెక్టర్ (ఫా అండ్ డబ్ల్యూ ఆపరేషన్) ఎస్. చంద్రశేఖర్‌లు భూమి పూజ చేశారు. కిష్టారం వై. జంక్షన్ సమీపంలో రూ. 5 కోట్ల 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సింగరేణి జీఎం కార్యాలయానికి శంకుస్థాప అనంతరం కొత్తగూడెం జనరల్ మేనేజర్ జక్కం రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సింగరేణి మైన్‌లలో ఉత్పత్తి అయ్యే బొగ్గు కన్నా సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఉత్పత్తయ్యే బొగ్గు అత్యధికంగా నమోదవుతూ సింగరేణికే గుండెకాయల తయారైందని అన్నారు. జేవీఆర్ ఓసీ , కిష్టారం ఓసీలలో వందలాది మంది ఉద్యోగం నిర్వహిస్తున్నప్పటికీ వారి సమస్యలు పరిష్కరించుకోవడానికి 60 కి. మీటర్ల దూరంలో ఉన్న జీఎం కార్యాలయానికి వెళ్లి రావడానికి ఇబ్బందిగా మారిందని, కార్మికులు, ఉద్యోగుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి సీఎండి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లి నూతన కార్యాలయం నిర్మాణానికి రూ. 5.30 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్‌లు అన్నారు. సత్తుపల్లికి జీఎం కార్యాలయం మంజూరు కావడానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఎంతో కృషి



చేశారని, ఈ కృషి ఎమ్మెల్యే సండ్రకే దక్కుతుందని జీఎం జక్కం రమేష్, టీబీజీకెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్‌లు అన్నారు. ముందుగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సింగరేణి డైరక్టర్ చంద్రశేఖర్‌లకు జీఎం రమేష్, పీఓ ఎస్. వెంకటాచారిలు ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కిష్టారం సర్పంచ్ చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఎంపీటీసీ పాలకుర్తి సునిత రాజు, కమిషనర్ కె. సుజాత, జెడ్పీటీసీ రామారావు, సీఐ టి. కరుణాకర్, కిష్టారం సొసైటీ అధ్యక్షులు మామిళ్లపల్లి కృష్ణయ్య, లారీ అసోసియేషన్ అధ్యక్షులు జేష్ట లక్ష్మణరావు, ఎస్ఓటూ జిఎం శ్రీ రమేష్, ఏరియా ఇంజనీర్ రఘురామ్‌రెడ్డి, ఏజిఎం సివిల్ సూర్య నారాయణ, కిష్టారం పీఓ ఎంవీ. నర్సింహారావు,డిజిఎం పర్సనల్ శ్యామ్యుల్ సుధాకర్, డీజిఎం ఎస్టేట్ ఆంజనేయ శెట్టి,

ఏజీఎం ఎస్టేట్స్ బుడగం రామకృష్ణ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, సీనియర్ పీవోలు సుధాకర్, కె. దేవదాస్, విజయ్ సంధీప్, ఫిట్ సెక్రటరీ ఎస్. శ్రీరాంమ్మూర్తి, యూనియన్ నాయకులు మురళీ, రెడ్డి, క్రాంతి, శ్రీనివాస్, రమేష్ మరియు కొత్తగూడెం ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బండ మణిదీప్ జన్మదినం సందర్భంగా అన్నదానం

జనగామ, అక్టోబరు 16, ప్రభాతవార్త:

జనగామ తెరాస సీనియర్ నాయకులు బండ యాదగిరిరెడ్డి-పద్మ దంపతుల కుమారుడు బండ మణిదీప్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం జనగామ అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జనగామ రైల్వేస్టేషన్ వద్ద నివసిస్తున్న అనాథలు, అభాగ్యులకు అన్నదానంచేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా జనగామ అమ్మఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణి, ముఖ్యసలహాదారుడు వంగభీమ్‌రాజ్ మాటా్లడుతూ ఈరోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న మణిదీప్‌రెడ్డి అమ్మ ఫౌండేషన్ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన యాదగిరిరెడ్డి-పద్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రతీ ఒక్కరు తమ పుట్టినరోజు సందర్భంగా పదమందికి ఆకలితీర్చి వేడుకలుజరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాం గ్రెస్‌నాయకులు చెంచారపు బుచ్చిరెడ్డి, బీజేపీ నాయకులు గండి నాగరాజు, లగిశెట్టి వెంకటేశ్వర్లు, జనగామ అమ్మఫౌండేషన్ టీం సభ్యులు కొయ్యడ రవి, సల్లమహేష్, బింగినర్సింహులు, షాడ అశీష్, కరుణ్, కొత్తపల్లిసుధాకర్, జోగుసాయి, శివ, వంశీ పాల్గొన్నారు.



## బచ్చన్నపేట నేషనల్ హైవేకు బైపాస్‌వద్దు

బచ్చన్నపేట, అక్టోబరు 16, ప్రభాతవార్త:

బచ్చన్నపేట నేషనల్ హైవేకు బైపాస్‌రోడ్డు వద్దని బచ్చన్నపేట వాసులు ఆందోళన చేశారు. జనగామ నుంచి సిద్దిపేటకు వెళ్లే 365/బి బచ్చన్నపేటలో బైపాస్ సర్వే చేస్తుండగా అందులో ఉన్న ప్లాట్ల యజమానులు అధికారులను నిలదీశారు. తాము ఎంతోకష్టపడి ఈ ప్లాట్లను కొనుగోలు చేశామని ఆవేదన వ్యక్తంచేశారు. తమకు ఈ బైపాస్‌రోడ్డు పర్మీషన్ ఉన్నట్లు చూపించాలని సర్వే అధికారి ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్‌కె.పాల్ గౌతంను నిలదీశారు. దీంతో అధికారులు ఇట్టిరోడ్డుకు ప్రపోజల్ మాత్రమే తయారు చేస్తున్నామని, ప్రస్తుతం బచ్చన్నపేట పట్టణంలో ఉన్న పాతరోడ్డునుంచే అనుమతి ఉందని వారు వివరించారు. 3కానీ సర్వే చేయమని అధికారులు చెప్పడంతో ఈ సర్వే నిర్వహిస్తున్నామన్నారు. కానీ ఇట్టి సర్వే ఆపివేస్తున్నామని ప్రస్తుతం బైపాస్ రోడ్డు ప్రపోజల్ చేయం అని హామీ ఇచ్చారు. కానీ ఇట్టి ప్లాట్లలో వేసిన బౌండ్రిలలో తొలగించాలని డిమాండ్‌చేశారు. దీంతో తక్షణమే ఈ బౌండరీలను తొలగిస్తున్నామని అందరి సమక్షంలో సర్వే సిబ్బందితో తొలగించారు. ఇప్పటి నుంచి బైపాస్‌కు సంబంధించిన సర్వే చేయమని అధికారులు హామీ ఇచ్చారు.



## విద్యుత్ సవరణచట్టం రద్దుకై ఉద్యమించాలి


పాలకుర్తి, అక్టోబరు 16, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ చట్టం రద్దుకై రైతులు ఉద్యమించాలని రైతుసంఘం జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఐలమ్మ స్మారకభవనంలో రైతుసంఘం రెండవ మండల మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ అన్నిరకాల పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలు రద్దుచేయాలని దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున సాగిన ఉద్యమంలో రైతుసంఘం పోరాటం చేసినట్లు చెప్పారు. పాల ఉత్పత్తులు వ్యవసాయ పరికరాలపై జీఎస్‌టీ ఎత్తివేయాలని వారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మాచర్ల సారయ్య, చిట్యాల సోమన్న, సోమసత్యం, బెల్లిసంపత్, పనికర రాజు, భాస్కర్ కుమార్, ఇంద్రారెడ్డి, ఎల్లయ్య, రమేష్, బాబు పాల్గొన్నారు.

## ఋషిగంపల ఆంజనేయులుగౌడ్ ఆర్థికసాయం

జనగామ టౌన్, అక్టోబరు 16, ప్రభాతవార్త:

రాజరాజేశ్వరి వృద్ధాశ్రమం పరిస్థితి స్థితిగతులపై ఆర్థికసహకారం అందించాల్సిందిగా జనగామ అమ్మఫౌండేషన్ పిలుపుమేరకు స్పందించిన జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఋషిగంపల ఆంజనేయులుగౌడ్ అమ్మ ఫౌండేషన్ పిలుపుమేరకు రాజరాజేశ్వరి వృద్ధాశ్రమానికి రూ.5వేలు ఆర్థికసాయం అందించడంతోపాటు పదిరోజులకు సరిపడా కూరగాయలు అందించి తన గొప్ప మానవత్వాన్ని చాటుకున్నందున ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్యసలహాదారులు వంగభీమ్‌రాజ్ అభినందించారు. కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్, అంబాల శివనాథ్‌గౌడ్, చాడ బబ్లు , పులిగిల్ల శ్రీకాంత్, చింతకింది రవీందర్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# సింగరేణి ఆధ్వర్యంలో పోటీలు

**కోల్‌బెల్ట్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్



ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో డిపార్ట్‌మెంటల్ బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించారు. క్రీడల గౌరవ కార్యదర్శి గుండు రాజు ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో సింగరేణి కార్మికులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని రీజినల్ స్థాయి పోటీలకు పంపించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ పోటీలలో స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ పాక శ్రీనివాస్, కేప్టెన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఈనెల 18న కొమురంభీం వర్ధంతి

**భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

ఆదివాసుల హక్కుల కోసం, ఆస్తిత్వం కోసం పోరాడిన మహానీయుడు



కొమురం భీం 82వ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 18న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించటం జరుగు తుందని కౌన్సిలర్, తుడుందెబ్బ జిల్లా నాయకుడు బద్ది సమ్మయ్య వెల్లడించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించే వర్ధంతికి జిల్లాలోని ఆదివాసీలు, కులసంఘాలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# యూటీఎఫ్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16:**

యూటీఎఫ్ జిల్లా మహాసభలను వచ్చే నెల 27న మణుగూరులో నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు అన్నారు. ఆదివారం



మణుగూరు పట్టణంలో యూటీఎఫ్ మహాసభల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కిషోర్ సింగ్, కృష్ణ, ఎస్.వెంకటేశ్వర్లు, వి.వీరస్వామి, బి.మురళి, తావుర్యా, కారం సీతారామయ్య, వెంకన్న, ఇంద్రసేనారెడ్డి, విజయభాస్కర్, రాజారాం, కిరణ్, శ్రీనివాస్, భాస్కర్, రాము, నరేందర్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ ఆర్థిక సహాయం

**పినపాక ప్రభాతవార్త:**

మల్లారం గ్రామానికి చెందిన ఇర్ప సమ్మయ్య ఇటీవలే అనారోగ్య కారణంగా మరణించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం, యువజన నాయకులు చందా వరప్రసాద్ ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క కుమారుడు ధనసరి సూర్య సహకారంతో 50 కేజీలు బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమరం వెంకటేశ్వర్లు, జాడి శ్రీరాములు, పాపారావు, శ్రీను, పడిగా సాయి, చంటి, రాంగోపాల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా ఇన్సెంటీవ్ అందజేయాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

ఆశ వర్కర్‌లకు కరోనా ఇన్సెంటీవ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ద్వితీయ మహాసభ విజయ, రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించగా సిఐటియు నాయకులు చెన్నూరి రమేష్, మెట్టుకొండ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ జిల్లాలోని 14 పిహెచ్‌సిలలో పని చేస్తున్న ఆశా వర్కర్‌లకు కరోనా సమయంలో పని చేసిన 19 మాసాల్లో కేవలం 3 మాసాలకు గాను 3000 ఇన్సెంటివ్ మాత్రమే చెల్లించి నేటి వరకు 16 నెలల ఇన్సెంటివ్‌ను అందజేయలేదన్నారు. ఇంటింటికి వెళ్లి కరోనా సమయంలో కష్టపడి పనిచేసిన ఆశా వర్కర్‌లకు ఇప్పటి వరకు చెల్లించకపోవటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కనీస వేతనం రూ. 21 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశా వర్కర్‌లకు రెస్టు రూంలను కేటాయించాలని, అధికారుల వేదింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గల 430 మంది ఆశా వర్కర్‌ల సమస్యల సాధనకు సీఐటియు నిరంతరం పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపడుతుందని సాయిలు ప్రకటించారు. వారి డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, రమ, విజయ, మమత, ఎండి సఫీయా పాల్గొన్నారు.



# అన్నారంలో హెల్త్ క్యాంపు విజయవంతం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16:**

మణుగూరు మెడికల్ అసోషియేషన్, డాక్టర్స్ అసోషియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలో హెల్త్ క్యాంపు, దోమతెరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో 450 మంది డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులతోపాటు దోమతెరలు అందజేశారు. మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జయశ్రీ, డాక్టర్ కెవి.ముధుసూదన్‌రావు, డాక్టర్ శశిధర్, డాక్టర్



వీరశేఖర్, ఫిజియోథెరఫీ శ్రీనివాసరావులు హెల్త్ క్యాంపులో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా మెడికల్ అసోషియేషన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి పాల్గొని హెల్త్ క్యాంపు ప్రారంభించారు. దానధర్మ ట్రస్టు అధ్యక్షురాలు గంటా రాధ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపుకు హాజరైన ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతోపాటు టెంట్లు, బల్లలు, కుర్చీల ఏర్పాటుతోపాటు వాటర్ సప్లయ్ చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మెడికల్ అసోషియేషన్ నాయకులు ముత్తంశెట్టి నాగేశ్వర్‌రావు, సంకా రాధాశ్యాం గుప్తా, సత్యనారాయణ, చెన్నకేశవులు, శ్రీనివాసచారి, సురేష్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ప్రజలలోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత కార్యకర్తలదే: రేగా కాంతారావు

## మన సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శం

**పినపాక ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారధ్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. ఏదూళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్డులో గల జివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిధిగా పినపాక ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేశారు. అందులో భాగంగా దళితులకు అందించే దళిత బంద్ పథకం దేశంలో ఎక్కడా కూడా లేనటువంటి పథకం అని దీని ద్వారా అనగారిన దళిత వర్గాలు ఆర్థిక చేయూతనివ్వడామే కాకుండా వారి భవిష్యత్ తరాలకు బాసట వేశారని, ఎంతో కాలం నుంచి ఏజెన్సీలో పోడు భూమి సాగు చేసుకుంటూ పట్టాలు లేక ఇబ్బంది పడుతున్న గిరిజనులకు సీఎం కేసీఆర్ పోడు భూమి సర్వే నిర్వహించి అర్హులందరికీ త్వరలోనే పోడు పట్టాలు అందజేస్తారని, మరుగునపడి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుల వృత్తుల వారికి



చేయూతనిస్తూ వారి వారి కుల వృత్తులకు సంబంధించిన అభివృద్ధికి కావలసిన ఆర్థిక సాయం చేయడమే కాకుండ వారికి వెన్నుదన్నుగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పారిపాలన గురించి ప్రతి కార్యకర్త ప్రజలోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత ఉందని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చి అనగారిన పేద ప్రజల అభ్యున్నతికి కేసీఆర్ నడుం బిగించారని దీనికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైన్యంల పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కష్టపడి ప్రజలకు సేవ చేస్తే కచ్చితంగా విజయం సాదిస్తామని ఆదిశగా ప్రతి కార్యకర్త ప్రజా ప్రతినిధులు నాయకులు పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ రవి శేఖర్ వర్మ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరెడ్డి, సొసైటీ డైరెక్టర్ కొండరు రాము, కొండెరు నాగభూషణం, సీనియర్ నాయకులు కొలెటి భవాని శంకర్, దాట్ల వాసుబాబు, బుల్లిబాబు, పోలిశెట్టి సత్తిబాబు, ఎంపీటీసీ సత్యం, కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్‌ను కలిసిన బంజార నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్16:**

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పినపాక నియోజకవర్గం సేవాలాల్ సేవా బంజార నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కేసీఆర్ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడంతోపాటు బంజార భవన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## చికిత్సపొందుతున్న కల్లుగీతకార్మికుడికి పరామర్శ

**గార్ల, అక్టోబర్16 ప్రభాతవార్త:**

తనసొంత పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా విషసర్పం కాటుకు గురై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రదమచికిత్స అందించి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న మండల కేంద్రంలోని కల్లుగీత



కార్మికుడు, గౌడసంఘం మండల మాజీ అద్యక్షులు కొత్తకొండ కుమార్‌గౌడ్‌ను మండల బిఆర్ఎస్ అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ పరామర్శించారు. ఈసందర్బంగా బాదితుడిని పరామర్శించి పాముకాటుకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకొని ఇల్లందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియనాయక్‌కు ఫోన్‌ద్వారా విషయాన్ని తెలపగా ఆమే వెంటనే స్పందించి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్‌ను ఆదేశించినట్లు లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. పరామిర్శంచిన వారిలో సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు ధరావత్ సక్రు, తెలంగాణ యాదవ మహసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజుయాదవ్, మైనార్టి నాయకులు మహ్మద్ షఫియుద్దిన్, గౌడసంఘం నాయకులు కత్తిసత్యం, ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర

**కల్లూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

ఆదివారం కల్లూరు ఇమేజ్ గార్డెన్‌లో జరిగిన పట్టణానికి చెందిన షేక్ రెహ్మాన్, హమీద దంపతుల కుమార్తె రెహానా, మహ్మద్ ఖాన్‌ల వివాహ వేడుకలో శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా ప్రతినిధి పసుమర్తి చందర్‌రావు, జట్పీ, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, షేక్ కమ్లి, సీనియర్ నాయకులు తురాబలీ, యాకూబ్, మేకల కృష్ణ, బొప్పన రామారావు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, వేంసూరు సర్పంచ్ ఫైజుద్దీన్, హుస్సేన్ ఖాన్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వే సత్వరం పూర్తి చేసి హక్కు పత్రాలివ్వాలి

**పెనుబల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

పోడు భూముల సర్వే సత్వరం పూర్తి చేసి, హక్కు పత్రాలివ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెమట విశ్వనాథం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పార్థసారథిపురంలో వ్యవసాయ కార్మిక సంఘం బాధ్యులతో, ఫారెస్ట్ సిబ్బందితో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా పోడు భూములకు పట్టాలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సర్వేకు పూనుకుందని, సర్వే సత్వరం పూర్తిచేసి హక్కు పత్రాలిచ్చి బ్యాంక్ ఋణాలు, రైతుబంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా యంత్రాంగాన్ని పెంచి సత్వరమే పూర్తిచేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా రాములు, పదం వెంకటేశ్వర్లు, సున్నం నాగేశ్వరరావు, కుంజా చిన్నరాములు, నరసమ్మ, విజయకుమారి, కుంవజా ఈదబాబు, రమణయ్య పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం క్యాంపు కార్యాలయం ప్రారంభం

**సత్తుపల్లి, అక్టోబర్ 16 ,ప్రభాతవార్త:**

సత్తుపల్లిలోని జేవీఆర్, కిష్టారం ఓసీల ఉద్యోగులు, కార్మికుల సౌకర్యార్థం సింగరేణి గెస్టౌస్ నందు ఆదివా రం జీఎం క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. పై రెండు ఓసీలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల యొక్క సౌకర్యార్థం,పాలనా పరమైన కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయడానికి జీఎం క్యాంపు కార్యాలయం జేవీఆర్ ఓసీ అతిధి గృహం ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. క్యాంపు కార్యాలయంలో జిఎం జక్కం రమేష్ ఆదివారం నుంచి లాంఛనంగా తన కార్యక్రమాలను ప్రారంబించడం జరిగింది. జీఎం రమేష్‌ను ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి, ఎస్ఓ టూ జీఎం శ్రీ ఎం౦. రమేష్, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి తెలిపారు.

## గొర్రెల పెంపకందారుల సంక్షేమమే ధ్యేయం




**నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల, మేకల పెంపకందారుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆదివారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణ నందు గొర్రెల పెంపకందారుల సంఘం డోల్‌దెబ్బ ఆధ్వర్యంలో గొర్రెల రుణాలు – సంక్షేమ పథకాలు అనే అంశ పై సదస్సు జరిగింది. అంతకు ముందు రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం ను స్దానిక పాత బస్టాండ్ వద్ద నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు మోటార్ బైక్ ర్యాలీతో భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సదస్సులో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంను పలువురు నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సదస్సులో దూదిమెట్ల బాలరాజుయాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ కోసం రూ.12వేల కోట్లు కేటాయించిందని ఆయన చెప్పారు. గొల్ల, కురుమలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటున్నదని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో గొల్ల, కురుమల కోసం రూ.100 కోట్లతో పది ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బారి మల్సూర్‌యాదవ్, మండల నాయకులు కూరాకుల నాగేశ్వంరరావు, గొలుసు రవి, మన్నె కృష్ణారావు, వాకదాని నాగేశ్వరరావు, ఎనికె జానకిరామయ్య, మెట్టెల నాగేశ్వరరావు, జటంగి వెంకన్న, యలగాల భూషయ్య, అమిరబోయిన భిక్షం, పిన్నబోయిన కోటేశ్వరరావు, దాసరి రామారావు, పేరం నాగేశ్వరరావు, మన్నె రవి, మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వేను సమగ్రంగా చేయాలి

### సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి



**కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

పోడు భూముల సర్వేను సమగ్రంగా చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం వజ్జ రామారావు అధ్యక్షతన మండల కేంద్రమైన కామేపల్లిలో ఆదివారం నిర్వహించారు.సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి క్రిష్ణ మాట్లాడుతూ....పోడు భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని,సాగు చేస్తున్న ప్రతి రైతుకి హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు.జిల్లాలో ఉన్న ఏజన్సీ మండలాలలో ఐటీడీఏ లేకపోవడం వలన గిరజనులకి అందవల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపధ్యంలో తక్షణమే జిల్లాలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కారపాటి సీతారాములు, ఎల్లెబోయిన రాఘవులు,పొడుగు పెంటయ్య, కిన్నెర రామచంద్రయ్య,సూరబాక ధనమ్మ పాల్గొన్నారు.

## ప్రభాకర్‌ను పరామర్శించిన సుజాత మంగీలాల్

**కామేపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:**

మండలం కొత్తలింగాల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పగిడిపల్లి ప్రభాకర్‌ను వైఎస్ఆర్ టిపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు,ఇల్లందు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బానోత్ సుజాత మంగీలాల్ ఆదివారం పరామర్శించారు.రెండు రోజుల క్రితం ప్రమాదవ శాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రభాకర్ తీవ్రంగా గాయపడటంతో పరామర్శించారు.ఆరోగ్యపరిస్థితిని అడిగితెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆర్థిక సహాయం కూడా చేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ గుండ్ల రమేష్,గుండ్ల ఆనందరావు,పగిడిపల్లి కాటయ్య పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**గార్ల, అక్టోబర్16 ప్రభాతవార్త:**

ఇటివల మండల కేంద్రంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన వేముల



సంపత్ కుటుంబాన్ని ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సోసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి,లతో కలిసి పరామర్శించి ఆర్థిక సహయం అందించారు. ఈసందర్బంగా ఆయన సంపత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్థిక సహయం అందించి అదైర్య పడవద్దని అండగా ఉంటామని మనోదైర్యం అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, టిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు షేక్. యాకూబ్‌పాష, వీరేందర్, చాంద్‌మల్, పాల్త్యి కిషన్, మీరాపఠాన్, మల్లిబాబు, శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్య, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## అటవీ సంరక్షణ నియమాలను ఉపసంహరించుకోవాలి

**గార్ల, అక్టోబర్16 ప్రభాతవార్త:**

గిరిజనుల హక్కులకు భంగం కలిగించే అటవీ సంరక్షణ నియమాలను ఉపసంహరించుకోవాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి జి.సక్రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ఆద్వర్యంలో ఆదివారం పోడుభూముల సాగుదారుల గ్రామాలను సందర్శించి భూములను పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు బిజెపి అధికారంలోకి వచ్చాక దేశాన్ని అమ్మకాలకు ప్రయోగశాలగా మార్చిందని, అభివృద్ధి,అటవీరక్షణ అంటు గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములు, అడవులపై గిరిజనులకున్న హక్కులను కాలరాస్తున్నారన్నారు. సాగుదారుల నుండి బలవంతంగా భూములను లాక్కొని బడా కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పాలనే కుట్రలను ఉపస ంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పట్టాలను అందజేస్తామని సర్వేల పేరుతో కాలయాపన చేస్తు గిరిజనుల మోసం చేయాలని రాష్ట్రప్రభుత్వం చూస్తుందని, అలా చేస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను చేపడుతామని హెచ్చరించారు. ఈనెల29న పాకాలకొత్తగూడ సెంటర్‌లో జరుగు జిల్లా స్థాయి సదస్సుకు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిద్దబోయిన మంగయ్య, కిషన్, వెంకన్న, నర్సయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, తదితరులున్నారు.



## పేద ప్రజల అభివృద్దే ముఖ్యమంత్రి లక్ష్యం ః ఎమ్మెల్యే

*మహా-బాద్ రూరల్,అక్టోబర్ 16,ప్రభాతవార్త*

పేద ప్రజల అభివృద్దే ముఖ్యమంత్రి కేసీఅర్ లక్ష్యమని మానుకోట ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ...ముఖ్యమంత్రి అశీసు ్సలతో నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారనే కాకుండా,అరోగ్యశ్రీ పథకం వర్తించని అనేక వ్యాదులకు సిఎంఅర్ఎఫ్‌ద్వార ముఖ్యమంత్రి పేదలకు చేయూతను అందిస్తున్నారన్నారు.నియోజకవర్గంలోని సిఎంఅర్ఎఫ్ చెక్కుల లబ్దిదారులకు అలస్యం కాకుండా నేరుగా మునుగోడు నుండి బయల్దేరి వచ్చి చెక్కుల పంపిణీ చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిఫల్ చైర్మెన్ డాక్టర్ రాంమోహాన్‌రెడ్డి,వైస్ చైర్మెన్ ఎండి ఫరీద్,పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు గద్దె రవి,గోగుల రాజు,యాస వెంకట్‌రెడ్డి,యాస రమేష్,సమ్మక్క,విజయ్ యాదవ్,రహీం,వెంకన్న,వివిద గ్రామాల ఎంపిటీసిలు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.






# అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్న ఖాదర్‌పేట

### పాలకవర్గ సమష్టి కృషి... గ్రామస్తుల తోడ్పాటు...

### ఎమ్మెల్యే పెద్ది ప్రత్యేక చొరవ

### వరుసగా రెండు పర్యాయాలు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు

*ప్రభాతవార్త- చెన్నారావు పేట:*

మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఓ గ్రామపంచాయతీ దానికి తగ్గట్లుగానే అన్ని వనరులను వినియోగించుకుంటూ అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా నిలుస్తూ పలు గ్రామాలకు దిక్సూచిగా నిలిచిందనడానికి మండలంలోని ఖాదర్‌పేట గ్రామం నిదర్శనంగా చెప్పవచ్చు. ఇందుకు గ్రామస్తుల తోడ్పాటు ప్రభుత్వ సహకారంతో పాటు పాలకవర్గం సమిష్టికృషి ఎంతో ఉందనడానికి అభివృద్ధి పనులే ఉదాహరణగా నిలుస్తున్నాయి.

**ప్రభుత్వ కార్యాక్రమాలను విజయవంతం చేస్తూ....**

కాగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో గ్రామపంచాయతి ఎప్పుడు ముందుంటుంది. గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామితో పాటు పంచాయతీ కార్యదర్శి వాసం వీరన్నలు మమేకమై కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. అవి ఇవి అనే కాకుండా అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తుంటారు. ముఖ్యంగా గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం, ఇంటింటికి ఇంకుడుగుంతల ఏర్పాటు మురికి కాల్వల నిర్మాణం వీధి దీపాల ఏర్పాటు విరివిగా మొక్కలు నాటి హరితహారాన్ని విజయవంతం చేయడం అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతిలోనే పనులన్ని పూర్తి చేయసాగారు. వీటితో పాటే విద్య, వైద్యం, అంగన్‌వాడి, పారిశుధ్ద్య నిర్వాహణ పచ్చదనం పరిశుభ్రత వంటివి నిర్వహిస్తుంటారు. స్మశానవాటిక నిర్మాణం, క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డుల నిర్మాణం వంటివి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకంటే వీరు ముందజంలో నిర్వహించారు. అంతేగాక గ్రామంలో వివిధ రకాల పనులను నిర్వహిస్తూ వస్తున్నారు. వీటితో పాటే గ్రామంలో గ్రామీణ పోస్టల్ శాఖ ఏర్పాటు నిర్వాహణతో పాటు మహిళా సంఘాలను ఏక్యం చేసి పొదుపులపై దృష్టి పెట్టడం మన ఊరు మనబడిలో పాఠశాలను పటిష్టం చేయడం వంటి పనులను కొనసాగించారు.

**వాడవాడన సీసీ రోడ్లు....**

కాగా గ్రామ సర్పంచ్ కుమారస్వామి సీసీ రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పవచ్చు. గ్రామంలో సుమారు 700 మీటర్ల పొడవున సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారని సర్పంచ్ పేర్కొన్నారు. ఇంకా మరో 20 మీటర్ల నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. నెక్కొండ నర్సంపేట ప్రధాన రహదారికి గ్రామాన్ని కలుపుతూ ఏర్పాటు చేసిన రింగ్ రోడ్డు ఎంతో ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఇందుకోసం ప్రభుత్వ సహకారంతో పాటు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవ ఎంతో ఉందన్నారు.

**వరుసగా రెండు సార్లు ఉత్తమ అవార్డు....**

కాగా అన్ని రంగాల్లో ముందున్న ఖాదర్‌పేట వరుసగా రెండు పర్యాయాలు ఉత్తమ అవార్డుకు ఎంపికైందని సర్పంచ్ అనుముల కుమారస్వామి పేర్కొన్నారు. జూన్‌లో తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా రెండో ఏడాది సైతం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి మూడో ఏడాది సైతం ఉత్తమ అవార్డును అందుకొని హైట్రిక్ సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు గ్రామస్తుల సహకారం ప్రోత్సాహం పాలకవర్గం సమిష్టి కృషి సిబ్బంది పనితీరు ఎంతో ఉందని వారు పేర్కొన్నారు.








## కుటుంబాన్ని పరామర్శించిన డా.సుధాకర్ రావు

*పెద్దవంగర,అక్టోబర్ 16,ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ తండ్రి మేకల వెంకటయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి



మరణించగా విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు డా.సుధాకర్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించారు.ఆయన వెంట సర్పంచ్ దుంపల జమునసమ్మయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్,పిఎసిఎస్ డైరక్టర్ వెంకన్న నాయక్,నాయకులు కుమారస్వామి,నీలం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి ఆర్థిక సహాయం

*పెద్దవంగర,అక్టోబర్ 16,ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని మహారాజుల కాలనీకి చెందిన చిలుక ముత్తయ్య ఇటివల అనారోగ్యంతో మృతి చెందారు.పేదరికంతో ఇబ్బందులు పడుతున్న



మృతుడి కుమారులు చిలుక యాదిగిరి,చిలుక శ్రీను,చిలుక జంపయ్యలకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి స్థానిక సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీరామచంద్రయ్య శర్మ సహాకారంతో రెండు వెల రుపాయలతోపాటు 50కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు చెరుకు యాకయ్య,చిలుక రజిత,మాజీ వార్డు సభ్యులు చిలుక భిక్షం,చిలుక వెంకటయ్య,ఈదురు వెంకన్న,చెరుకు యాకయ్య,సుంకరి వెంకన్న,యూత్ నాయకులు చిలుక సిద్ధు,చిలుక మహేష్,దంతాలపల్లి ప్రశాంత్,చెరుకు ప్రవీణ్,వినయ్,నవీన్,మహేష్,జంపయ్య,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్‌ను కలిసిన రోశిరెడ్డి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డిని ఆదివారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ సభ్యులు యడమకంటి రోశిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, భద్రాచలం దేవస్థానం పట్టుబట్టలు, ప్రసాదాన్ని అందించి, శాలువాతో ఆయనను సత్కరించారు. రోశిరెడ్డి మాట్లాడుతూ . శనివారం విశాఖపట్నం విమాణాశ్రయం ఆవరణలో వై.ఎస్.ఆర్.సీ.పీ మంత్రులు రోజా, జోగి రమేష్, టీటీడీ చైర్మన్ వై.వీ.సుబ్బారెడ్డిల కార్లపై జనసేన కార్యకర్తలు చేసిన దాడికి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలనిడిమాండ్ చేశారు. టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లు నడుచుకుంటూ పవన్‌కళ్యాణ్ ఎప్పటికప్పుడు ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.

## కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శా

*నర్సింహులపేట,అక్టోబర్ 16,ప్రభాతవార్త*

మండలంలోని పెద్దనాగారం స్టేజితోపాటు,మండల కేంద్రంలో తెరాస పార్టీ జిల్లా నాయకులు కె దామోదర్ రెడ్డి తల్లి లక్ష్మమ్మ (80)అనారోగ్యంతో ఆదివారం మృతిచెందటంతో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో తెరాస జిల్లా నాయకులు టేకుల యాదగిరిరెడ్డి,సర్పంచ్ వేముల రజితారెడ్డి,తెరాస మండల అధ్యక్షులు మైదం దేవేందర్,బండి రమేష్, మదర్ ,కొండబత్తిని రవికుమార్,లింగయ్య,ఎరనాగి వెంకన్న, నెల్లికుదురు జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఆదివాసీలను అడవుల నుండి గెంటివేసేందుకు కుట్ర

*గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

స్వాతంత్ర్య వజ్రోత్సవ దేశంలో ఆదివాసీల అభివృద్ధిని విస్మరించి వారిని అడవుల నుండి గెంటివేసే కుట్రలు జరుగుతున్నాయని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ ఆరోపించారు. గూడూరులో ఆదివారం నిర్వహించిన ఆదివాసి యోధుడు కొమురంభీం 82 వర్ధంతి వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లోని కొమురంభీం విగ్రహానికి తుడుందెబ్బ దాని అనుబంధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ నిర్వహించిన సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను, వారి మనుగడను పరిరక్షించే చట్టాలను విస్మరించి అటవీ సంపదను కార్పోరేట్ సంస్థలకు, బడా పెట్టుబడిదారి వ్యవస్థలకు దారాధత్తం చేసే ప్రయత్నం జరుగుతున్నదన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీ స్వయం పాలన కొనసాగితనేనే ఆదివాసీలు లబ్ధిపొందుతారన్నారు. అందువల్ల ఏజెన్సీ ప్రాంతాలలో బూర్జువా రాజకీయాలను అంతం చేసే దిశగా కొమురంభీం స్ఫూర్తితో పోరాటాలు చేయాలని, ఆదిఆసీ పాలిత స్వరాజ్య స్వయం పాలన దిశగా జోడెన్‌ఘడ్ రాష్ట్ర సాధనకై ఉద్యమించాలన్నారు. ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పకడ్బందిగా అమలు చేసే విధంగా పాలకుల మెడలు వంచాలన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని డిమాండ్ చేసారు. కొమురంభీం చరిత్రను, ఆశయాలను ప్రపంచం ఆదరించి గుర్తింపునిచ్చిందని, ఇది ప్రపంచ ఆదివాసీలు గర్వించదగ్గ విశయమని , భీం ఆశయాలను కొనసాగించడానికి ఆదివాసీలందరు ముందు వరసలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ దాని అనుబంధ సంఘాల నాయకులు బొల్లి సారయ్య, పొడుగు కృష్ణమూర్తి, చాపల నాగయ్య, దారం స్వామి, ఈసం రమేష్, బత్తు శ్రీను, ముయ్యబోయిన వెంకన్న, పూనెం సమ్మయ్య, మోకాళ్ల వెంకన్న, శివకుమార్, భాగ్యలక్ష్మి,






## కొత్తగూడ సభకు తరలిరండి

*గూడూరు, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత రైతుకూలీ




సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29న కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించనున్న సదస్సుకు పెద్దెత్తున తరలిరావాలని సంఘం మండల ప్రతినిధులు కోరారు. మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామంలో సదస్సు నిర్వహణపై ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంత గిరిజన రైతాంగాన్ని ఇరుకున పెట్టే విధంగా అమలు చేయబోతున్న అటవీ సంరక్షణ నియమాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రతినిధులు టేకుమట్ల సమ్మన్న, పడిగ శ్రీను, దొంతోజు ఉపేందర్, జనార్ధన్, లక్ష్మక్క, స్వరూప, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి విరమించుకోకపోతే ప్రతిఘటిస్తాం

## -టిఆర్ఎస్ ఎస్సీసెల్ విభాగం పాలేరు నియోజకవర్గం నేతల హెచ్చరిక

*నేలకొండపల్లి, అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి క్యాంప్ కార్యాలయం ముట్టడించే ప్రయత్నాలను ఎమ్మార్పీఎస్ నాయకులు విరమించుకోకపోతే అడ్డుకుని ప్రతిఘటిస్తామని టిఆర్ఎస్ ఎస్సీసెల్ పాలేరు నియోజకవర్గం లోని నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల ముఖ్య నాయకులు బచ్చలకూరి శ్రీనివాసరావు, సూరేపల్లి వేణునాధం, కుక్కల సామేలు, చాట్ల పరుశురామ్, గోపె రాము, కొప్పు ఆంజనేయులు, మానుకొండ శ్రీనివాస్, నారపాటి రమేష్, పోలెపొంగు వెంకటేశ్వర్లు, మెటు యాకయ్య తీవ్రంగా హెచ్చరించారు. ఆదివారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణ నందు వారు విలేకరులతో మాట్లాడారు. పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి దళితుల ఆపద్బాంధవుడని, నిరంతరం దళితుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న శాసనసభ్యుడని వారు చెప్పారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి పై కొందరు ఎమ్మార్పీస్ నాయకులు తమ స్వార్ధ రాజకీయ లబ్దికోసం తప్పుడు ప్రచారాలు



చేస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో దళితుల అభివృద్ధి కోసం పని చేస్తున్న ఏకైక ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి అని వారు అన్నారు. ఎమ్మెల్యే కందాళ ఉపే ందరరెడ్డి పై తప్పుడు ప్రఛారాలు మానుకోవాలని వారు హితవు చెప్పారు.

గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎస్సైకి కొంత మంది దళిత యువకులకు జరిగిన వాగ్వాదంతో ఎమ్మెల్యేకు ఏమాత్రం సంభందం లేదని వారు అన్నారు. ఆరోజు ఎస్సై స్రవంతి తమను కులం పేరుతో ధూసించలేదని గణేష ఉత్సవ కమిటి సభ్యులు మీడియా సమావేశంలో చెప్పినా ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ విషయం పై ఎందుకు రాద్దాంతం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. మాదిగ జాతి అవమాన పడే విధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు వ్యవహరిస్తోన్నారని వారు విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో చనిపోయిన ప్రతి కుటుంబానికి రూ.10వేలు ఆర్ధిక సహాయం చేస్తున్న గొప్ప నాయకుడు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి అని వారు చెప్పారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి పిలుపు ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు అందరూ ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి సహాయం పొందినవారేనని వారు అన్నారు. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనం రోజున ఎస్సైతో వాగ్వాదం చేసిన గణేష్ ఉత్సవ కమిటి సభ్యుడు, దళిత యువకుడు సోడెపొంగు ప్రశాంత్ మాట్లాడుతూ ' మాభవిష్యత్‌ను ఆగం చేసే విధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రయత్నించవద్దని, మమ్మల్ని బదనాం చేయవద్దని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి చేస్తే మీ ఇళ్ళను ముట్టడిస్తామని' ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమయంలో టిఆర్ఎస్ ఎస్సీసెల్ విభాగం నాయకులు పెద్దపాక వెంకటేశ్వర్లు, కొండా కనకప్రసాదు, పొట్టపింజర నాగులు, పగిడికత్తుల రాంబాబు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కావేరి విత్తనాలతో లాభం పొందాలి

*గంగారం, అక్టోబర్ 16, ప్రభాతవార్త*

కావేరి సీడ్స్ వారి కొత్త రకం మొక్కజొన్న విత్తనాల వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు ఒనగూరుతాయని ఆ కంపెనీ సేల్స్ మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి



తెలిపారు. మండలంలోని జంగాలపల్లి గ్రామంలో ఆదివారం గుగులోతు వెంకన్న అనే రైతు సాగు చేస్తున్న మక్కజొన్న చేనులో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎం మాట్లాడుతూ కావేరి మక్క విత్తనాలు యాసంగి, వానకాల పంటలకు అనుకూలమన్నారు. అన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటూ, నీటి ఎద్దడిని కూడా తట్టుకునే శక్తి ఉందన్నారు. ఇతర విత్తనాలతో పోల్చుకుంటే ఈ విత్తనాల ద్వారా ఒక ఎకరాకు 3 నుండి 5 క్వింటాళ్ల దిగుబడి అదనంగా వస్తుందన్నారు. క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంపిణిదారుడు ప్రతాపని సంతోష్, కంపెనీ ప్రతినిధులు లెంకలపల్లి శ్రీను, చెవ్వ శివకుమార్ పాల్గొన్నారు.

# సాయినాథుని సన్నిధిలో రజతోత్సవ వేడుకలు

## -ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ పూజలు

*ఖమ్మం రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ ఆదివారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామ పరిధిలోని శ్రీ ద్వారకమయి షిరిడీ సాయి సేవా ఆలయం నందు సాయినాథుని సన్నిధిలో రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మంగళవాయిద్యాల మధ్య ఘన



స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలో



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్నదానాన్ని ఆమె ప్రారంభించారు.

## మానవత్వాన్ని చాటుకున్న పోలీసులు

*ఖమ్మం రూరల్, అక్టోబర్ 16 ప్రభాతవార్త:*

ఖాకీలు మేము సైతం సమాజ సేవలో ముందుంటామని నిరూపించారు. నడవలేని దివ్యాంగ యువకుడికి చేయూత అందించారు మానవత్వాన్ని చాటుకొని పోలీసులు తమ పనితీరుకు నిర్వచనాన్ని కనబరిచారు. ఆదివారం జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో ఇలాంటి అరుదైన సంఘటన ఇది. ఖమ్మం నగరంలోని నయాబజార్ విద్యాలయంలో పరీక్ష రాయటానికి ఓ దివ్యాంగ యువకుడు అక్కడికి చేరుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద తన పరిస్థితిని, లోపలికి వెళ్లటానికి తర్జన పడుతున్న తరుణంలో పోలీసులు హుటాహుటిన దివ్యాంగుడి వద్దకు చేరుకున్నారు. పరీక్ష సమయం గడువు సమీపిస్తుండటంతో దివ్యాంగుడు కంగారుతో పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్ ప్రకారం తనకు కేటాయించిన రూమ్‌ను చూసుకొని లోపలికి ఎలా వెళ్లాలో తికమకపడుతూ నిరీక్షించాడు. అక్కడే బందోబస్తు నిర్వహిస్తున్న రూరల్ సిఐ ఎం. శ్రీనివాసరావు, రఘునాథపాలెం ఎస్ఐ ఎం.రవి సమయస్ఫూర్తితో వ్యవహరించి వీల్‌చైర్‌ను తెప్పించారు. అట్టి దివ్యాంగుడుని స్వయంగా వీల్ చైర్‌లో కూర్చోబెట్టి పరీక్ష కేంద్రంలోకి తీసుకువెళ్లి మానవత్వాన్ని చూపారు.



# ప్రశాంతంగా గ్రూప్ -I ప్రిలిమినరీ పరీక్ష

## 80.69 శాతం మంది హాజరు - పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ భవేశ్‌మిశ్రా తెలిపారు. పట్టణంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తున్న సంఘమిత్ర డిగ్రీ కాలేజి, మాంటీస్సోరీ స్కూల్, ప్రభుత్వ డీగ్రీ కాలేజిలలో గల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో 2373 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా వీరి కోసం 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 1915 మంది అనగా 80.69శాతం మంది పరీక్షకు హాజరు అయినట్లు వెల్లడించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం ద్వారా ఉదయం 8.30 నుండి 10.15 వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించామని, పరీక్షా కేంద్రాల్లో అవసరమైన విద్యుత్ సరఫరా, సీసీ కెమెరా, విద్యార్థులకు డెస్క్, తాగునీటి సౌకర్యం కల్పించామని, పారదర్శకంగా పరీక్షల నిర్వహణ జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలకు దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన అభ్యర్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బద్రతను ఏర్పాటు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేశామని, ఆదివారం జరిగిన పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని పేర్కొన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద 108 సేవలను సిబ్బంది మేరుగు నరేష్, సత్యనారాయణ, సుజాత, శంకర్‌రావు, మల్లారెడ్డి అందజేశారు.





# ప్రపంచవ్యాప్తంగా ముందుకెళ్లుతున్న డిజిటల్ బ్యాంక్‌లు

## కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

డిజిటల్ బ్యాంక్‌లు ప్రపంచవ్యాప్తంగా ముందుకెళ్లుతున్న కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఆదివారం డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బ్యాంకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో 75డిజిటల్ బ్యాంకులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరే ంద్రమోడీ జాతికి అంకితం చేశారన్నారు. డిజిటల్ బ్యాంకింగ్‌లో 11, 12రకాల బ్యాంక్‌సేవలు ఉన్నాయని వివరించారు. మొదటగా తెలంగాణలో మూడు డిజిటల్ బ్యాంక్ యూనిట్లను ప్రారంభించడం జరిగిందని తెలియచేశారు. డిజిటల్ బ్యాంక్‌లు ప్రపంచ వ్యాప్తంగా ముందుకెళ్లుతున్నాయని తెలిపారు. రైతులకు నరేంద్రమోడీ ఇస్తున్న డిజిటల్ బ్యాంకింగ్ సిస్టమ్ ద్వారా ఇంటినుంచే లావాదేవీలు చేసుకోవచ్చునని తెలిపారు. సామాన్యులకు సైతం క్రెడిట్ కార్డులు, పేటీఎం కార్డులు ఉన్నాయని, ఇంటర్నెట్ బ్యాంకింగ్, డిజిటల్, బ్యాంకింగ్ చిరువ్యాపారులు సైతం వాడుతున్నారని తెలిపారు. జన్‌ధన్ అకౌంట్ కింద పేద ప్రజలకు 25లక్షల కోట్ల రూపాయలు అందచేశామని తెలిపారు. పేదప్రజలకు మధ్య దళారులతో మోసపోకుండా నాలుగుకోట్ల రేషన్‌కార్డులు గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. కరోనా కాలంలో కూడా వ్యాక్సినేషన్ ఉచితంగా అందించినట్లు వివరించారు. సమావేశంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డియాదగిరిరెడ్డి, బ్యాంక్ అధికారులు మేనేజింగ్ డైరెక్టర్ (ఆర్,సి అండ్ ఎస్ఎఆర్‌జి) అశ్విన్‌కుమార్ తివారి, హైదరాబాద్‌సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ అమిత్ జింగ్రాన్, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీజేపీ నాయకురాలు రావుపద్మ, పార్టీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్షలకు 82శాతం హాజరు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్-1 పరీక్షలకు జిల్లాలో 3410మందికి గాను 2810మంది హాజరు కాగా 82శాతంగా నమోదైనట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఆదివారం జిల్లాలోని 14కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో జిల్లా కేంద్రంలో ఉన్న పరీక్షా కేంద్రాలు కొన్నింటిని కలెక్టర్ అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్‌తో కలిసి పర్యవేక్షిస్తూ నిర్వహణ తీరును అభ్యర్థులకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల, అనంతరం జనగామ ఫార్మసీ కళాశాల, సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, ఏకశిల బీఈడీ కళాశాల, ఏకశిల పబ్లిక్ స్కూల్, ఆర్యభట్ట హైస్కూల్‌లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరును అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపట్టిన పనులను పరిశీలించారు. అదేవిధంగా సీసీకెమెరాలను, బయెయోమెట్రిక్ విధానం పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరం తాగునీరు ఏర్పాట్లు, పరిశీలించి పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేవని నిర్వాహకులు తెలియచేయడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తంచేశారు. గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.







జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ పరీక్షలు



**మహబూబాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

జిల్లాలో గ్రూప్-1 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. జిల్లాలోని మహబూబాబాద్‌లో 13 పరీక్షా కేంద్రాలు, తొర్రూర్‌లో రెండు పరీక్షా కే ంద్రాలు ఏర్పాటు చేయగా 3279 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పలు కారణాల నేపథ్యంలో 773 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా అధికార యంత్రాంగానికి, పోలీసు అధికారులు, సిబ్బందికి కలెక్టర్ శశాంక ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థుల హాజరు శాతం, బయోమెట్రిక్ విధానం, ప్రథమ చికిత్స క్యాంప్‌ను కలెక్టర్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు.

# లక్ష్మీదేవిపేటలో పాత చీపుర్లతో రైతుల రాస్తారోకో

- 359,105 సర్వే నెంబర్లు పట్టా భూములు
- ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చాడని
- లక్ష్మీదేవిపేట సర్పంచ్ ఇంటి ముట్టడికి యత్నం
- ములుగు సిఐ రంజిత్ చొరవతో రాస్తారోకో విరమణ

**వెంకటాపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో నర్సి ంగాపూర్, లక్ష్మీపురం, లక్ష్మీదేవిపేట గ్రామాల రైతులు పాత చీపుర్లు పట్టుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటి హాలు నుండి ప్రధానకూడలి లోని అంబేద్కర్ సెంటర్ వరకు రైతులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రోడ్డుపై సుమారు గంట పాటు బైఠాయించి 359, 105 సర్వే నెంబర్ల భూము లపై ప్రభుత్వానికి తప్పుడు నివేదిక ఇచ్చాడని సర్పంచ్ పై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆగ్రహంతో సర్పంచ్ గట్టు కుమారస్వామి ఇంటిని ముట్టడించేందుకు రైతులు యత్నం చేశారు. సర్వే నెంబర్లు 359, 105 లలో 60 ఏళ్ల నుండి భూములను సాగు చేసుకుంటుండగా సర్పంచ్ రెవెన్యూ సిబ్బందికి అవి ప్రభుత్వ భూములని తప్పుడు నివేదికలు ఇవ్వడంతో తాము నానా ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. ఒక గ్రామ సర్పంచ్ అయి ఉండి రైతులకు మేలు చేయాల్సి ంది పోగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీతో చేతులు కలిపి అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. సర్వే నెంబర్ 359 లో 961 ఎకరాలు, సర్వే నెంబర్ 105 లో 133 ఎకరాల పట్టా భూమిలో రెవెన్యూ అధికారులు రికార్డులు పరిశీలించకుండా కనీసం నోటీసులు ఇవ్వకుండానే ఆ భూములు అసైన్డ్ భూములుగా మార్చడం వలన మూడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాతల కాలం నాటి నుండి భూములను కొనుగోలు చేసి సాగుచేసుకొని బ్యాంకుల్లో లోనులు సైతం తీసుకున్నామని ఇప్పుడు అవి ప్రభుత్వ భూములని ప్రకటించడం బాధాకరంగా ఉందని రైతులు అన్నారు. 105 సర్వే నెంబర్ లో 10 సంవత్సరాలుగా పెంచుకుంటున్న జామాయిల్ చెట్లను నరికివేసి పట్టాలు ఇప్పిస్తామని సర్పంచ్ పేద ప్రజలను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. గుప్త నిధుల తవ్వకాలు, క్షుద్ర పూజలు చేసే సర్పంచి హైకోర్టును కూడా తప్పుదోవ పట్టించంతో రూ. 50 వేలు జరిమాన వేయడం జరిగిందని అన్నారు. ఎన్నో కేసులు ఉన్నా ధన బలంతో దౌర్జన్యాలకు పాల్పడుతున్న సర్పంచ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న ములుగు సి.ఐ రంజిత్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని, ఆర్డీఓ స్థాయి అధికారితో పూర్తిస్థాయి సర్వే జరిపించి న్యాయం జరిగేలా చూస్తానని పేర్కొనడంతో రైతులు రాస్తా రోకోను విరమించారు. కాగా అమాయకులను తప్పుదోవ పట్టిస్తున్న సర్పంచ్ తో పాటు గట్టు రాజయ్య, గుండ్ల నర్సయ్య, మారపల్లి సమ్మయ్య, మామిడి నరసింహారాములు అలియాస్ పులిపై కేసు నమోదు చేయాలని వారు సిఐని రైతులు కోరారు. ఈ రాస్తా రోకో కార్యక్రమంలో రైతులు సూర్యనేని మురళీధర్ రావు, గొర్రె ఓదెలు, గాజబోయిన దేవేందర్, బస్వోజు రమణాచారి, చెల్పూరి శంకర్, వేల్పుల సమ్మయ్య, మోహన్, మాజీ ఎంపీటీసీ గొర్రె లక్ష్మీ, పోలం లక్ష్మీ ప్రసన్నలతో మూడు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

